రాధాకృష్ణన్‌కు అభినందనల వెల్లువ




# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd

మేడారం జాతర ఏర్పాట్లపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 254 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- బుధవారం 10 సెప్టెంబర్ 2025



## ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు

# ఆర్థిక సాయం అందించండి

● వరదలు, వర్షాల వల్ల దెబ్బతిన్న రాష్ట్రాన్ని ఆదుకోండి ● రుణాల రీ స్ట్రక్చర్‌కు అనుమతించి భారం తగ్గించండి ● కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలమ్మకు సిఎం రేవంత్ వినతి



**న్యూఢిల్లీ, 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల కు ఆర్థిక సాయం అందించాలని సిఎం రేవంత్ రెడ్డి కేంద్రాన్ని కోరారు. ఈమేరకు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భేటీ- అయ్యారు. రాష్ట్రంలో భారీ వర్షాల వల్ల సంభవించిన నష్టంపై ఆర్థికమంత్రికి నివేదిక అందజేశారు. ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్‌రెడ్డి, కె.రఘువీర్‌రెడ్డి, బలరాం నాయక్ తదితరులు సీఎం వెంట ఉన్నారు. రేవంత్‌రెడ్డి దేశ రాజధాని ఢిల్లీలో పర్యటనలో ఉన్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో సమావేశం అయ్యారు. ఈ భేటీ-లో పలు కీలక అంశాలపై చర్చించారు. ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలు , వరదల వల్ల సంభవించిన నష్టానికి సంబంధించి ప్రాథమిక అంచనాలను ఇప్పటికే కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌కి ఇచ్చింది రేవంత్‌రెడ్డి ప్రభుత్వం. తెలంగాణలో చేపడుతున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటుకు ప్రత్యేక నిధులతో పాటు, రాష్ట్రానికి మిగతా2లో...



## భారత ఉపరాష్ట్రపతిగా

# సీపీ రాధాకృష్ణన్..

## కూటమి అభ్యర్థిపై గెలుపు

● 452 ఓట్లు పొందిన రాధాకృష్ణన్ ● సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు

**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** భారత 17వ ఉప రాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణ ఎన్నికయ్యారు. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థి.. కూటమి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డిపై విజయం సాధించారు. ఎన్నికల్లో సీపీ రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు వచ్చాయి. సుదర్శన్‌రెడ్డిపై 152 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఉప రాష్ట్రపతి ఎన్నికలు మంగళవారం జరిగాయి. ఎన్నికల్లో మొత్తం 767 మంది ఎంపీలు ఓటు వేశారు. ఇందులో లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు ఉన్నారు. ఎన్డీయే అభ్యర్థి అయిన సీపీ రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు రాగా.. కూటమి అభ్యర్థి అయిన జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి 300 ఓట్లు వచ్చాయి. 17 మంది ఎంపీలు గైర్హాజరవగా.. 15 ఓట్లు చెల్లకుండా పోయాయి. ఎలక్టోరల్ కాలేజీలో మొత్తం 781 మంది సభ్యులు ఉన్నారని రాజ్యసభ సెక్రటరీ తెలిపారు. ఎన్నికల్లో 767 మంది సభ్యులు ఓటు వేశారని.. 752 చెల్లుబాటు అయ్యాయని ఆయన తెలిపారు. విజయానికి 377 ఓట్లు అవసరమని వివరించారు.సీపీ రాధాకృష్ణన్ పూర్తి పేరు చంద్రపురం పొన్నుస్వామి రాధాకృష్ణన్. ఆయన 1957 అక్టోబర్ 20న తమిళనాడు తిరుప్పూర్‌లో సీకే పొన్నుసామి, కే జానకి దంపతులకు జన్మించారు. తూత్తుకుడిలోని వీఓ చిదంబరం కళాశాల నుంచి బ్యాచిలర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ డిగ్రీ అందుకున్నారు. 1974లో ఆయన జనసంఘ్ రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీకి ఎన్నికయ్యారు. 1980లో బీజేపీలో చేరారు. అటల్ బిహారీ వాజ్‌పేయికి సన్నిహితుడు. ప్రస్తుతం ఆయన తమిళనాడు గవర్నర్‌గా కొనసాగుతున్నారు. అంతకుముందు ఆయన జూలై 31, 2024 నుంచి మహారాష్ట్ర గవర్నర్‌గా పనిచేశారు. అంతకుముందు ఫిబ్రవరి 2023 నుంచి జూలై 2024 వరకు జార?ండ్ గవర్నర్‌గా సేవలందించారు.తెలంగాణ గవర్నర్‌గా పని చేసిన తమిళిసై సౌందర్ రాజన్ రాజీనామా చేయడంతో మిగతా2లో...




## అల్లు బిజినెస్ పార్కులో పెంట్ హౌజ్ నిర్మాణం

అక్రమ నిర్మాణంపై జిహెచ్ఎంసి నోటీసులు

**హైదరాబాద్,సెప్టెంబర్ 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఒకవైపు పుష్ప 2 వివాదం ముగిసింది అనుకునేలోపే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి అల్లు ఫ్యామిలీకి మరో షాక్ తగిలింది. ఇటీవల అమ్మ మరణించి బాధలో ఉన్న ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్‌కి గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు నోటీసులు జారీ చేశారు. జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 45లో ఉన్న ఆయనకు చెందిన అల్లు మిగతా2లో...

## హిమాచల్ వరద ప్రాంతాల్లో ప్రధాని ఏరియల్ సర్వే



తోణ సాయంగా 1500 కోట్లు ప్రకటించిన ప్రధాని

**న్యూఢిల్లీ, 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** భారీ వర్షాలు, వరదల తో అతలాకుతలమైన హిమాచల్ ప్రదేశ్ కు తక్షణ సాయం కింద ప్రధాని మోదీ రూ.1500 కోట్ల సాయం ప్రకటించారు. రాష్ట్రంలోని వరద ప్రభావిత, కొండచరియలు విరిగిపడిన ప్రాంతాల్లో పరిస్థితులను ఏరియల్ సర్వే ద్వారా పరిశీలించారు. ఈ క్రమంలోనే మృతుల బంధువులకు రూ.2 లక్షల చొప్పున, గాయపడిన వారికి రూ.50 వేల చొప్పున పరిహారం ప్రకటించారు. హెలికాప్టర్‌లో ఏరియల్ సర్వే అనంతరం ప్రధాని మోదీ కాంగ్రాలో ముఖ్యమంత్రి సుఖ్విందర్ సింగ్ సుఖు,గవర్నర్ శివప్రతాప్ శుక్లా తదితరులతో మిగతా2లో...

## ఆపరేషన్ సిందూర్‌లో 400 శాస్త్రవేత్తల సేవలు





## నేపాల్‌లో ముదిరిన

# రాజకీయ సంక్షోభం

● దేశ అధ్యక్షుడు,ప్రధానులతో సహా మంత్రుల రాజీనామా

● కర్ఫ్యూను కూడా లెక్కచేయకుండా ఆందోళనలు



**ఖాట్మండ్,9 (పిసిడబ్ల్యూ న్యూస్):** నేపాల్ లో రాజకీయ సంక్షోభం, యువత హింసాత్మక ఆందోళనల నేపథ్యంలో ప్రధాని కేపీ శర్మ ఓలి ,నేపాల్ అధ్యక్షుడు రామచంద్ర పాడెల్ తమ పదవులకు రాజీనామా చేశారు. జనరల్ జెడ్ యువత నిరసనలు హింసాత్మకంగా మారడంతో దేశం అట్టుడికి పోతోంది. దీంతో ప్రధాని, నేపాల్ అధ్యక్షుడు రాజీనామా చేయక తప్పలేదు. నేపాల్ అధ్యక్షుడు రామచంద్ర పాడెల్ తో సహా పలువురు అగ్రశ్రేణి రాజకీయనాయకుల నివాసాలపై నిరసనకారులు దాడి చేయడంతో పాటు-, పార్లమెంటును ధ్వంసం చేయడంతో ప్రధాని ఓలి రాజీనామా చేయక తప్పని పరిస్థితి ఏర్పడింది. సోషల్ మీడియాపై నిషేధం, ప్రభుత్వం పై అవినీతి ఆరోపణల నేపథ్యంలో మిగతా2లో...

## గ్రూప్-1 ర్యాంకుల

# నిలిపివేత

- మెయిన్స్ పునః మూల్యాంకనం చేయండి
- కుదరకపోతే తిరిగి పరీక్ష నిర్వహించండి
- తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు హైకోర్టు ఆదేశం



**హైదరాబాద్,9 (పిసిడబ్ల్యూ న్యూస్):** గ్రూప్-1 మూల్యాంకనం, ర్యాంకింగ్ లిస్ట్‌పై తెలంగాణ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. మార్చి 10న ఇచ్చిన ఫలితాల ఆధారంగా ప్రకటించిన జనరల్ ర్యాంకింగ్ లిస్ట్, మార్కుల జాబితాను ఉన్నత న్యాయస్థానం రద్దు చేసింది. సంజయ్ వర్సెస్ యూపీఎస్సీ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం పునఃమూల్యాంకనం జరపాలని టీజీపీఎస్సీని ఆదేశించింది. ఈ ప్రక్రియను 8 నెలల్లోపు పూర్తిచేయాలని హైకోర్టు స్పష్టం చేసింది. ఇలా చేయని పక్షంలో మెయిన్స్ పరీక్షలు రద్దు చేయాల్సి మిగతా2లో...



## కెసిఆర్ స్ఫూర్తితో జాగృతి పోరాటం

అందరినీ కలుపుకుని సామాజిక తెలంగాణ కోసం పోరు

జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

**హైదరాబాద్,9 (పిసిడబ్ల్యూ న్యూస్):** కేసీఆర్ అజెండాను తెలంగాణ జాగృతి తరఫున ముందుకు తీసుకెళ్తామని ఆ సంస్థ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. కాళోజీ జయంతి సందర్భంగా జాగృతి కార్యాలయంలో కాళోజీ చిత్రపటానికి ఆమె పూలమాల వేసి నివాళులర్పించారు. బుధ వారం చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగానూ మిగతా2లో...

## గ్రూప్-1 పరీక్షలు తిరిగి నిర్వహించాలి



హైకోర్టు తీర్పు ఓ గుణపాఠం కావాలి

నిరుద్యోగులకు న్యాయం చేయాలి

హైకోర్టు తీర్పును స్వాగతించిన కెటిఆర్

**హైదరాబాద్, 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** టీఎస్పీఎస్సీ నిర్వహించిన గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల కేసులో తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఒక గుణపాఠమని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. నిరుద్యోగ యువతకు న్యాయం లభించడంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు. హైకోర్టు తీర్పు నిజంగా హర్షించదగినది. గతంలో గ్రూప్-1 పరీక్షల్లో అక్రమాలు జరిగాయని నిరుద్యోగులు సాక్ష్యాధారాలతో సహా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినప్పటికీ, టీఎస్పీఎస్సీ మొండిగా వ్యవహరించింది. నిరుద్యోగుల ఆరోపణలను, వారు లేవనెత్తిన అంశాలను పట్టించుకోకుండా మూర్ఖంగా మిగతా2లో...

## ప్రజాకవి కాళోజికి సిఎం రేవంత్ నివాళి



## భారత ఉపరాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్..

(మొదటి పేజీ తరువాయి)

ఆమె స్థానంలో తెలంగాణ, పుదుచ్చేరి గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించారు.ఆయన ఆర్ఎస్ఎస్‌లో పని చేశారు. బీజేపీ నుంచి 1998 లో కోయంబత్తూర్ నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు. 1999 సార్వత్రిక ఎన్నికల్లోనూ మళ్లీ గెలుపొందారు. ఆయన తమిళనాడు బీజేపీ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు కూడా . 2004 సార్వత్రిక ఎన్నికల్లో భారత కమ్యూనిస్ట్ పార్టీకి చెందిన కే సుబ్బరాయన్ చేతిలో ఆయన ఓటమి పాలయ్యారు. ఇటీవల జగ్‌దీప్ ధన్‌ఖర్ ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేయడంతో బీజేపీ ఆయనను ఎన్డీయే అభ్యర్థిగా ప్రకటించింది.

## హిమాచల్ వరద ప్రాంతాల్లో ప్రధాని ఏరియల్ సర్వే

(మొదటి పేజీ తరువాయి)

సమావేశమయ్యారు. సహాయక, పునరావాస చర్యలను సమీక్షించారు. నష్టాన్ని అంచనా వేశారు. ఈ సందర్భంగా వరద బాధితులను పరామర్శించారు. ప్రస్తుత విపత్కర పరిస్థితుల్లో రాష్ట్రం వెన్నంటే ఉంటామని.. వరద ప్రభావిత ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల పునరుద్ధరణకు అన్ని విధాలా సాయం చేస్తామని హామీ ఇచ్చారు. సహాయక చర్యల్లో నిమగ్నమైన ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, సైన్యం, రాష్ట్ర యంత్రాంగం సేవలను ప్రధాని మోదీ ప్రశంసించారు. ఇదిలా ఉండగా.. వరద నష్టాలను అంచనా వేసేందుకు కేంద్ర బృందాలు ఇప్పటికే హిమాచల్ ప్రదేశ్ లో పర్యటించాయి. ఈ నేపథ్యంలో కేంద్ర బృందాల నివేదికలతో రాష్ట్ర ప్రభుత్వం సమర్పించిన విజ్ఞప్తుల ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని మోదీ తెలిపారు. అనంతరం పంజాబ్‌లో పర్యటించారు.

## ఆపరేషన్ సిందూర్‌లో 400 శాస్త్రవేత్తల సేవలు

● ఇస్రో ఛైర్మన్ వీ నారాయణన్ వెల్లడి



**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఆపరేషన్ సిందూర్ సమయంలో 400 మంది శాస్త్రవేత్తలు నిరంతరం పనిచేసినట్లు– భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఛైర్మన్ వీ నారాయణన్ వెల్లడించారు. ఎర్త్ అబ్జర్వేషన్, కమ్యూనికేషన్ శాటిలైట్ల పనితీరును పరిశీలిస్తూ.. జాతీయ భద్రత అవసరాలకు అనుగుణంగా ఉపగ్రహాల సమాచారాన్ని అందించినట్లు– చెప్పారు. దిల్లీలో జరిగిన ఆల్ ఇండియా మేనేజ్‌మెంట్ అసోసియేషన్ 52వ జాతీయ మేనేజ్‌మెంట్ కన్వెన్షన్‌లో ప్రసంగిస్తూ ఈ విషయాన్ని వెల్లడించారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో అన్ని ఉపగ్రహాలు నిరంతరం కచ్చితత్వంతో పనిచేశాయన్నారు. అవసరమైన సమాచారాన్ని అందించాయి. 400లకు పైగా శాస్త్రవేత్తలు 247, పూర్తి సమయం పనిచేశారు. భూ పరిశీలన, కమ్యూనికేషన్ కు సంబంధించిన ఉపగ్రహాలన్నీ సంపూర్ణ సేవలందించాయని పేర్కొన్నారు. గగన్‌యాన్ ప్రాజెక్టులో భాగంగా ఇప్పటివరకు 7700 క్షేత్రస్థాయి పరీక్షలు పూర్తిచేశామన్నారు. మరో 2300 పరీక్షలు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని చెప్పారు. జాతీయ భద్రత, సరిహద్దు సంక్షోభం వంటి సమయాల్లో అంతరిక్ష రంగం కీలకంగా వ్యవహరిస్తుందన్న విషయం ఆపరేషన్ సిందూర్ సమయంలో మరోసారి స్పష్టమైన విషయం తెలిసిందే. ఆ సమయంలో విస్తృతంగా డ్రోన్లు, మందుగుండు సామగ్రి భారీ స్థాయిలోవినియోగించడం, దేశీయంగా అభివృద్ధి చేసిన ఆకాశ్‌తీర్ వంటి రక్షణ వ్యవస్థ సామర్థ్యాలను పరిశీలించడంలోనూ ఇస్రో ప్రముఖ పాత్ర పోషిస్తోంది. ఇందుకు సంబంధించి ఆయా శాఖలతో పనిచేస్తోంది.

## గ్రూప్–1 ర్యాంకుల నిలిపివేత

(మొదటి పేజీ తరువాయి)

వస్తుందని ఉన్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది.గ్రూప్–1మూల్యాంకనంలో అవకతవకలు జరిగాయని, పరీక్షలను రద్దు చేయాలని కోరుతూ కొందరు.. ఇప్పటికే ఎంపిక ప్రక్రియ పూర్తయి ఉత్తర్వుల దశలో ఉన్న పరీక్షలను రద్దు చేయరాదంటూ ఎంపి–కై–న అభ్యర్థులు మరికొందరు వేర్వేరుగా హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ పిటిషన్లపై జులై 7న న్యాయమూర్తి జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు వాదనలు విన్నారు. ఈ మేరకు తాజాగా తీర్పు వెలువరించారు. పునఃమూల్యాంకనం సాధ్యం కాకపోతే ఎనిమిది నెలల్లో మళ్లీ మెయిన్స్ పరీక్షలను నిర్వహించాలని స్పష్టం చేసింది. దీంతో ఇప్పటికే సర్టిఫికెట్ వెరిఫికేషన్ అయిన అభ్యర్థులకు చుక్కెదురైనట్లయింది. ఈ పిటీషన్లపై జూలై 7న వాదనలు ముగియడంతో తీర్పును రిజర్వ్ చేసింది. 2023 అక్టోబర్ 21 నుంచి 27 వరకు జరిగిన గ్రూప్–1 మెయిన్స్ పరీక్షలకు 21 వేల మంది విద్యార్థులు హాజరయ్యారు. ఆ పరీక్షల ఫలితాలను టీ–జీపీఎస్సీ ఈ ఏడాది మార్చి 10న విడుదల చేసింది. ఈ ఫలితాల్లో అభ్యర్థులకు వచ్చిన మార్కులపై అనేక అనుమానాలు తలెత్తాయి. పరీక్షల్లో జెల్ పెన్నులు వాడటం, కోఠి మహిళా కాలేజీలో పరీక్ష రాసిన అభ్యర్థుల్లో ఎక్కువ మంది సెలెక్ట్ కావడం, తెలుగు మీడియం అభ్యర్థులు తక్కువగా ఎంపిక కావడం, కేవలం 2 సెంటర్ల నుంచే టాపర్లు ఉండటం తదితర అంశాలపై పలువురు అభ్యర్థులు కోర్టును ఆశ్రయించారు. ఈ వివాదంపై సుదీర్ఘ విచారణ జరిపిన జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు తన తీర్పును వాయిదా వేస్తున్నట్టు– జూలై 7న ప్రకటించారు. తాజాగా ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా రీవాల్యుయేషన్ జరిపించాలని టీ–జీపీఎస్సీని ఆదేశిస్తూ తీర్పునిచ్చారు.

## అల్లు బిజినెస్ పార్కులో పెంట్ హౌజ్ నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి)

బిజినెస్ పార్క్‌పై ఈ చర్యలు తీసుకున్నారు. ఈ భవన నిర్మాణానికి నాలుగు అంతస్తుల వరకు మాత్రమే జీహెచ్ఎంసీ అనుమతులు ఇచ్చింది.. అయితే, తాజాగా భవనంపై అదనంగా ఒక పెంట్‌హౌస్‌ను నిర్మించారని అధికారులు ఇటీవలే గుర్తించారు. దీనిపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ, అనుమతులు లేని ఆ నిర్మాణాన్ని ఎందుకు కూల్చివేయకూడదో వివరించాలని కోరుతూ సర్కిల్–18 అధికారులు అల్లు అరవింద్‌కు షోకాజ్ నోటీసు పంపారు. అల్లు ఫ్యామిలీ వ్యాపార కార్యకలాపాలకు కేంద్రంగా ఉండనున్న ఈ అల్లు బిజినెస్ పార్క్ నిర్మాణ పనులు 2023 నవంబర్‌లో ప్రారంభమయ్యాయి. దివంగత నటు–డు అల్లు రామలింగయ్య 101వ జయంతి సందర్భంగా ఈ ప్రాజెక్టును మొదలుపెట్టారు. గీతా ఆర్ట్స్, అల్లు ఆర్ట్స్ వంటి సంస్థల కార్యాలయాలు ఈ భవనంలో ఉండనున్నాయి. అయితే, అక్రమ నిర్మాణాల కారణంగా ఈ భవనం ఇప్పుడు వివాదంలో చిక్కుకుంది. అయితే ఈ నోటీ–సులపై పలువురు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే అల్లు ఫ్యామిలీని టార్గెట్ చేస్తుందని కామెంట్లు– పెడుతున్నారు.

## ప్రజాకవి కాళోజికి సిఎం రేవంత్ నివాళి



**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రజాకవి కాళోజీ నారాయణ రావు జయంతి సందర్భంగా ఆమనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘనంగా నివాళి అర్పించారు. ఢిల్లీలోని తన నివాసంలో ఆ మహనీయుడి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఆయనతో పాటు పలువు ఎంపీలు. కాళోజీ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతనం ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు– వేసేందుకు తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు బయలుదేరారు.

## నేపాల్‌లో ముదిరిన రాజకీయ సంక్షోభం

(మొదటి పేజీ తరువాయి)

ప్రజల ఆగ్రహా నికి విద్యార్థుల నిరసనలు అద్దం పడుతున్నాయి. భద్రతా దళాలు, పోలీసులను మోహరించినా, కర్ఫ్యూ విధించినా, ప్రజాగ్రహం ముందు పనిచేయలేదు. ప్రజలు కీలకప్రాంతాలలో గుమి కూడి నిరసనలు తెలిపారు. సోషల్ మీడియాలపై నిషేధాన్ని ఎత్తివేసినట్లు– ప్రకటించినా అల్లర్లు ఆగలేదు. సోమవారం నిరసనకారులపై పోలీసు కాల్పుల్లో 19 మంది చనిపోవడంతో ప్రధాని రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ, వేలాది మందిగా ఆయన కార్యాలయంలోకి దూసుకు వచ్చిన కొద్ది సేపటికి ఓలి రాజీనామా చేసినట్లు– అధికారులు ప్రకటించారు. నేపాల్ లో అసాధారణ పరిస్థితులు నెలకొన్ననేపథ్యంలో తాను రాజీనామా చేస్తున్నట్లు– అధ్యక్షుడికి పంపిన లేఖలో ఓలి తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో రాజ్యాంగ బద్ధమైన,రాజకీయ పరిష్కారం సాధించేలా మార్గం సుగమం చేసేందుకే తాను పదవినుంచి తప్పుకుంటు–న్నట్లు– ఆయన తెలిపారు.భద్రతా పరిస్థితుల దృష్ట్యా ఖాఠ్మండూ లోని త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయంలో అన్ని విమానసేవలను నిలిపివేశారు. ఓలి రాజీనామాకు కొన్నిగంటలముందు నిరసనకారులు బాల్కోట్ లోని ఓ నాయకుడి ప్రైవేటు– ఇంటికి నిప్పు పెట్టారు. మాజీ ప్రధాని పుష్పకుమార్ దహల్, కమ్యునికేషన్ శాఖ మంత్రి పృథ్వీ సుబ్బ గురుంగ్, మాజీ హోం మంత్రి రమేష్ లేఖక్ తో సహా పలువురి ఇళ్లపైన కూడా దాడి చేశారు. ఖట్మండులోని కలంకి, కాలిమతి, తహచల్, బనేశ్వర్ , లలిత్పూర్ జిల్లాలోని చ్యసల్, చాపగౌ, థెగో వంటి ప్రాంతాల లోనూ భారీ ఎత్తున నిరసన ప్రదర్శనలు జరిగాయి. ఖట్మండు లోని బుదానీలకంఠలో మాజీ ప్రధాని షేర్ బహదూర్ దేవ్ బా ఇంటిపైనా దాడిచేసి, ధ్వంసం చేశారు. కొంత కాలంగా ప్రభుత్వంలో అవినీతికి వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్న జనరల్ జెడ్ గ్రూప్ ఈ మధ్య సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ లో తన దాడిని పెంచింది. దీంతో ఆగ్రహించిన ప్రభుత్వ పెద్దలు వాటిని నిషేధించడంతో ప్రజాగ్రహం వెల్లువెత్తింది. ప్రధాని రాజీనామా చేసిన నేపథ్యంలో నిరసనలు విరమించి చర్చలకు రావాలని, నేపాల్ సైన్యం, ఇతర భద్రతా ఏజెన్సీల చీఫ్ లు విజ్ఞప్తి చేశారు. ప్రధాని ఓలి, నేపాల్ అధ్యక్షుడు కూడా రాజీనామా చేయడంతో ఆందోళన కారులు ఆస్తులు, ప్రాణ నష్టం కలిగించవద్దని, తమ నిరసలు విరమించి, కాస్త సంయమనం పాటించాలని, చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించు కుందామని వారు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రకటనలపై నేపాల్ ఆర్మీ చీఫ్ అశోక్ రాజ్ సిగ్డేల్, నేపాల్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏక్ నారాయణ్ ఆర్యల్, హోం కార్యదర్శి గోకర్ణ దవాడి, సాయుధ పోలీసు దళం చీఫ్ రాజి ఆర్యల్, ఇన్ స్పెక్టర్ జనరల్ చంద్ర కుబేర్ ఖాపుంగ్, జాతీయ భద్రతా విభాగం చీఫ్ హుత్రాజ్ థాపా ఉన్నారు.

## రాధాకృష్ణన్‌కు అభినందనల వెల్లువ

- రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోడీ అభినందనలు

**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** భారత నూతన ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన సీపీ రాధాకృష్ణన్‌ను ప్రధాని మోడీ సహా విపక్ష నేతలు అభినందించారు. మంగళవారం జరిగిన ఎన్నికలో ప్రతిపక్ష ఇండి కూటమి అభ్యర్థి బి.సుదర్శన్‌రెడ్డిపై 152 ఓట్ల తేడాతో గెలుపొందారు. ఈ క్రమంలోనే రాధాకృష్ణన్‌కు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు, పలువురు ముఖ్యమంత్రులు, భాజపా నేతలు తదితరులు సామాజిక మాధ్యమాల వేదికగా ఆయనకు అభినందనలు తెలిపారు. మరోవైపు.. ఆయన సొంత రాష్ట్రం తమిళనాడులో పెద్దఎత్తున సంబరాలు చేసుకున్నారు. ప్రజా జీవితంలో రాధాకృష్ణన్ దశాబ్దాల అనుభవం దేశ పురోగతికి దోహదపడుతుంది. ఆయన పదవీకాలం విజయవంతంగా, ప్రభావవంతంగా కొనసాగాలని – రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆకాంక్షించారు. సమాజ సేవకు, పేదలు, అణగారిన వర్గాల సాధికారతకు రాధాకృష్ణన్ తన జీవితాన్ని అంకితం చేశారు. రాజ్యాంగ విలువలను బలోపేతం చేసే, పార్లమెంటరీ కార్యకలాపాలను సమర్థంగా నిర్వహించే అత్యుత్తమ ఉపరాష్ట్రపతిగా నిలుస్తారని విశ్వసిస్తున్నట్లు ప్రధాని నరేంద్ర మోదీ అభినందనలు తెలిపారు. సమాజంలోని అట్టడుగు స్థాయి నుంచి ఎదిగిన నేత రాధాకృష్ణన్. ఆయన సూక్ష్మబుద్ధి, పాలనపారమైన అనుభవం పార్లమెంటరీ ప్రజా స్వామ్య బలోపేతానికి, అణగారిన వర్గాల అభివృద్ధికి తోడ్ప డుతుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. నూతన ఉపరాష్ట్రపతి పార్లమెంటరీ సంప్రదాయాల నైతికతను కాపాడుతారని ఆకాంక్షిస్తున్నాం. అధికారవర్గం ఒత్తిళ్లకు తలొగ్గకుండా.. ప్రతిపక్షాలకు సమాన అవకాశాలు, గౌరవం అందిస్తారని ఆశిస్తున్నాం అని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తెలిపారు. ఉపరాష్ట్రపతి పదవికి రాధాకృష్ణన్ ఎన్నిక కావడం.. ఆయన పట్ల దేశ ప్రతినిధుల విశ్వాసాన్ని ప్రతిబింబిస్తుందని మాజీ ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ తెలిపారు.



## ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు ఆర్థిక సాయం అందించండి

(మొదటి పేజీ తరువాయి)

ఆర్థిక సాయం అందించాలని కోరారు. ఈ భేటీలో రాష్ట్రంలోని వివిధ ఆర్థిక, అభివృద్ధి అంశాలపై చర్చించారు. ముఖ్యంగా, గత ప్రభుత్వం తీసుకున్న అధిక వడ్డీ రుణాలను రీస్ట్రక్చర్ చేయాలని, అలాగే, తెలంగాణలో విద్యారంగ అభివృద్ధికి సహకరించాలని సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రిని కోరారు. గత ప్రభుత్వం ఇష్టారీతిగా అధిక వడ్డీలకు తీసుకున్న అప్పులు రాష్ట్ర ప్రభుత్వానికి భారంగా మారాయని ముఖ్యమంత్రి కేంద్ర మంత్రికి వివరించారు. ఈ రుణాల చెల్లింపులు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని, వాటిని తిరిగి చెల్లించడానికి లోన్ రీస్ట్రక్చరింగ్‌కు అనుమతించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో విద్యారంగం అభివృద్ధికి కేంద్రం అండగా నిలబడాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ముఖ్యంగా, యంగ్ ఇండియా స్కూల్స్, ఇతర విద్యా సంస్థల అభివృద్ధికి ...30 వేల కోట్లు– మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో సుమారు 90 శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ– వర్గాల పిల్లలకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించడమే యంగ్ ఇండియా స్కూల్స్ పథకం ముఖ్య ఉద్దేశ్యం. రాష్ట్రంలోని 105 శాసనసభ నియోజకవర్గాల్లో 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను నిర్మిస్తున్నామని, ఇప్పటికే నాలుగు పాఠశాలల నిర్మాణ పనులు మొదలయ్యాయని, మిగతా పాఠశాలలకు సంబంధించి టెండర్లు ముగిశాయని ఆయన తెలిపారు. ఒక్కో పాఠశాలలో 2,560 మంది విద్యార్థులు చదువుకునే అవకాశం ఉందని, మొత్తం 2.70 లక్షల మంది విద్యార్థులు ఈ పాఠశాలల్లో లబ్ధి పొందుతారని చెప్పారు. అత్యాధునిక వసతులు, ల్యాబ్‌లు, స్టేడియాలతో నిర్మించే ఈ 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణానికి ...21 వేల కోట్లు– ఖర్చు అవుతుందని అంచనా వేశారు. అలాగే, రాష్ట్రంలోని జూనియర్, డిగ్రీ, సాంకేతిక కళాశాలలు, ఇతర ఉన్నత విద్యా సంస్థల్లో ఆధునిక ల్యాబ్‌లు, మౌలిక వసతుల కల్పనకు ...9 వేల కోట్లు– అవసరమని సీఎం తెలిపారు. ఈ నిధుల సమీకరణ కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు అనుమతించడంతో పాటు–, పరిమితి నుంచి మినహాయింపు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. విద్యా రంగంపై రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న వ్యయాన్ని పెట్టుబడిగా పరిగణించాలని కూడా ఆయన కేంద్ర మంత్రిని అభ్యర్థించారు.

## గ్రూప్-1 పరీక్షలు తిరిగి నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి)

ముందుకు పోయిందని కేటీఆర్ విమర్శించారు. నిరుద్యోగులు లేవనెత్తిన ఏ అంశాన్ని పట్టించుకోకుండా వారిపై కేసులు పెట్టి, అణచివేతకి, లాఠీఛార్జీలకి గురిచేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈరోజు హైకోర్టు ఇచ్చిన తీర్పుకు ఏం సమాధానం చెబుతారని ఆయన ప్రశ్నించారు. ఈరోజు హైకోర్టు తీర్పుతో నిరుద్యోగులకు న్యాయం జరిగిందని, ఇది ముమ్మాటికీ గ్రూప్–1 బాధితుల అలుపెరగని పోరాటానికి దక్కిన గెలుపు అని ఆయన పేర్కొన్నారు.పరీక్షా కేంద్రాల కేటాయింపు, హాల్ టికెట్ల జారీ, పరీక్షా ఫలితాల్లోని అక్రమాల వంటి అనేక ఆరోపణలను, సాక్షాదారులను పరిగణలోకి తీసుకున్న హైకోర్టు ఇచ్చిన ఈ తీర్పు ప్రభుత్వ వైఫల్యానికి అద్దం పడుతుందని కేటీఆర్ అన్నారు. లోపభూయిష్టమైన పద్ధతులతో పరీక్షలు నిర్వహించి విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటు–న్న రేవంత్ రెడ్డి, ఈ కోర్టు తీర్పునకు మీ సమాధానం ఏంటి? హడావుడిగా పరీక్షలు నిర్వహించి, అవకతవకలకు పాల్పడిన మీ నిర్లక్ష్య వైఖరికి నేడు విద్యార్థులు నష్టపోతున్నారని ఆయన మండిపడ్డారు. గ్రూప్–1 పరీక్షల్లోని అక్రమాలకు వ్యతిరేకంగా పోరాడిన బాధితులకు తాము ఎల్లప్పుడూ అండగా ఉన్నామని కేటీఆర్ స్పష్టం చేశారు. అత్యంత కీలకమైన గ్రూప్–1 ఉద్యోగాలను అంగట్లో సరుకు మాదిరిగా అమ్ముకోవాలని చూసిన కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దల స్వార్థానికి హైకోర్టు తన తీర్పు ద్వారా అడ్డుకట్ట వేయడం చారిత్రక నిర్ణయమని ఆయన అన్నారు. 'ఎన్నికల ముందు, తర్వాత ఉత్త మాటలు చెప్పి నిరుద్యోగులను మోసం చేయాలని చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ తీర్పు ద్వారా బుద్ధి కలగాలని కేటీఆర్ అన్నారు. ఇచ్చిన హామీల సంగతి దేవుడెరుగు, కనీసం ఉద్యోగాలను భర్తీ చేయడం, అక్రమాలు లేకుండా పరీక్షలను ఎలా నిర్వహించా లో కూడా చేతగాని ఈ ప్రభుత్వ అసమర్థతను రాష్ట్ర యువత, విద్యార్థులు గుర్తిస్తున్నారన్నారు. హైకోర్టు ఆదేశాల మేరకు 8 నెలలలోపు రీ–వాల్యుయేషన్ లేదా రీ–మెయిన్స్ పరీక్ష నిర్వహించాలని కోరుతూ, తక్షణమే చర్యలు తీసుకోవాలని కేటీ–ఆర్ డిమాండ్ చేశారు. పరీక్షల నిర్వహణలో జరిగిన తప్పులకు బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర యువతకు క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. అనవసర పట్టుదలకు పోకుండా హైకోర్టు లేవనెత్తిన అనేక లోపాలను దృష్టిలో ఉంచుకొని తీర్పును వెంటనే అమలు చేసేందుకు ప్రయత్నం చేయాలి. ఈ అంశంలో విద్యార్థులు కోరుతున్న తీరుగా చర్యలు తీసుకోవాలని కేటీ–ఆర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మళ్లీ అప్పీళ్లు, కోర్టు కేసులు అంటూ యువతకు అన్యాయం చేయవద్దని కేటీఆర్ రాష్ట్ర ప్రభుత్వానికి హితవు పలికారు. విద్యార్థులు డిమాండ్ చేస్తున్న తీరుగా వెంటనే గ్రూప్ వన్ పరీక్షలను తిరిగి నిర్వహించి వేగంగా పూర్తి చేయాలని కేటీఆర్ కోరారు.

## కెసిఆర్ స్ఫూర్తితో జాగృతి పోరాటం

(మొదటి పేజీ తరువాయి)

అంజలి ఘటించారు. అనంతరం కవిత మాట్లాడుతూ.. ఉన్నతమైన ఆశయాలతో అడుగు వేయాలని ఆలోచిస్తున్నాం. ఉన్నతమైన లక్ష్యం దిశగా సంప్రదింపులు జరుగుతున్నాయి. సామాజిక తెలంగాణ సాధించే వరకు జాగృతి కార్యకర్తలు విశ్రమించబోరని అన్నారు. సామాజిక తెలంగాణ సాధన కోసం అందరినీ కలుపుకొని ముందుకు సాగుతాం. కేసీఆర్ అజెండాను తెలంగాణ జాగృతి తరఫున ముందుకు తీసుకెళ్తాం. కాళోజీ స్ఫూర్తితోనే అందరమూ పని చేశాం.. పని చేస్తాం. ఐలమ్మ స్ఫూర్తితో అందరూ విజృంభించి అన్యాయాన్ని ఎదుర్కోవాల్సిన అవసరం ఉందన్నారు.. మంగళవారం నాడు ప్రజాకవి కాళోజీ నారాయణ రావు జయంతిని పురస్కరించుకొని జాగృతి ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ చిత్రపటానికి కవిత నివాళులర్పించారు. ఇదే సమయంలో వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని ఆమె చిత్రపటానికి కూడా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన కవిత పలు కీలక వ్యాఖ్యలు చేశారు. సామాజిక తెలంగాణ కోసం తెలంగాణ జాగృతి కృషి చేస్తుందన్నారు. ఉన్నతమైన లక్ష్యంతో ముందుకు వస్తామని.. సామాజిక తెలంగాణ సాధించేవరకు జాగృతి కృషి చేస్తుందని చెప్పారు. అన్ని వర్గాలకు న్యాయం చేసేందుకు జాగృతి కృషి చేస్తుందన్నారు. తెలంగాణ సాధనలో బొంత పురుగునైనా ముద్దాడుతానన్న కేసీఆర్ స్ఫూర్తితో ముందుకు పోతామని కవిత చెప్పుకొచ్చారు. లెఫ్ట్ టు– రైట్ అందర్నీ కులుపుకుని ముందుకు వెళతామన్నారు. తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం మూడోసారి వచ్చుంటే సామాజిక తెలంగాణ కోసం కృషి చేసేవారని కవిత పేర్కొన్నారు. అందరి అభిప్రాయాలు తీసుకుని రాజకీయంగా ముందుకు వెళతామని స్పష్టం చేశారామె. ఇదే సమయంలో కాళేశ్వరం ప్రాజెక్టుపైనా కీలక కామెంట్స్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మల్లన్నసాగర్ నుంచే హైదరాబాద్‌కు తాగునీటి కోసం సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారన్నారు. రూ. 1500 కోట్ల ప్రాజెక్టును రూ. 7,500 కోట్లకు పెంచారని ఆరోపించారు. తెలంగాణ ప్రజల సొమ్మును మెగా కృష్ణా రెడ్డికి దోచి పెడుతున్నారంటూ కవిత తీవ్ర ఆరోపణలు చేశారు. కుంభకోణంలో భాగంగానే ప్రాజెక్టు అంచనాలు పెంచారని ఆరోపించారు.ఉపరాష్ట్రపతి ఎన్నికపై జాగృతి అధ్యక్షురాలు కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఎన్నికల్లో తెలంగాణ బిడ్డ సుదర్శన్ రెడ్డి గెలవాలని ఆకాంక్షించారు. ఉపరాష్ట్రపతి పదవికి సుదర్శన్ రెడ్డి వన్నె తెస్తారని పేర్కొన్నారు.

# మేడారం జాతర ఏర్పాట్లపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి












**ములుగు, సెప్టెంబర్ 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** 2026 జనవరి 28 నుంచి 31 వరకు జరగనున్న మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ మహా జాతర ఏర్పాట్లపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. భక్తులకు సౌకర్యాల కల్పన కోసం ఇప్పటికే ప్రభుత్వం 150 కోట్ల రూపాయలు కేటాయించిందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా - శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క తెలిపారు.మంగళవారం మేడారంలో మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ డాక్టర్ శబరిష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచంద్రలతో కలిసి విఐపి పార్కింగ్ రోడ్డు, పోలీస్ కంట్రోల్ రూమ్, హరిత హోటల్ తదితర ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం ఐటీడీఏ సమావేశ హాల్లో పూజారులు, అన్ని శాఖల అధికారులతో జాతర ఏర్పాట్లపై సమీక్ష జరిపారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కేటాయించిన నిధులతో పనులను 100 రోజుల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గద్దెల ప్రాంతంలో పూజారుల సూచనల మేరకు శాశ్వత హంగులతో పనులు చేయాలని సూచించారు. రాష్ట్రపతి, ప్రధానమంత్రి సహా వివిధ విఐపీలు హాజరయ్యే అవకాశం ఉండటంతో విమాన సౌకర్యాలు కూడా కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈసారి చేపట్టే పనులు శాశ్వతంగా నిలిచేలా ఉండాలని స్పష్టం చేశారు.దేవుళ్ల ప్రాంతంలో రాజకీయాలు చేసిన వారు ఎవ్వరూ ఎదగలేదని, జాతర ఏర్పాట్లు భక్తుల్లో అమ్మవార్లపై విశ్వాసాన్ని పెంపొందించేలా ఉండాలని మంత్రి సీతక్క సూచించారు.సమీక్షలో ప్లీచ్ ఇండియా ఫౌండేషన్ CEO డాక్టర్ ఈ.శివ నాగిరెడ్డి, అదనపు కలెక్టర్ (రెవిన్యూ) సి.హెచ్. మహేందర్ జి, పూజారుల సంఘం అధ్యక్షుడు జగ్గరావు, ఈఓ వీరస్వామి, ఇంజనీరింగ్ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా చైతన్య కవిత్వానికి కేరాఫ్ అడ్రస్ కాళోజి

**• ధిక్కార స్వరం కాళోజీ కవితలు**





**హన్మకొండ సెప్టెంబర్ 09(పిసిడబ్ల్యు న్యూస్):** వరంగల్, హనుమకొండ న్యాయమూర్తులు నిర్మలా గీతాంబ, డాక్టర్ పట్టాభి రామారావు, ప్రొఫెసర్ బన్న ఐలయ్య ధిక్కార స్వరంతో ప్రజా చైతన్య కవిత్వానికి కేరాఫ్ అడ్రస్ గా ప్రముఖ కవి కాళోజీ నిలిచారని వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి నిర్మలా గీతాంబ అన్నారు. వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయవాద సంఘాల ఆద్వర్యంలో వరంగల్ బార్ అసోసి యేషన్ అధ్యక్షులు వలుస సుధీర్ అధ్యక్షతన వరంగల్ కోర్టు ఆవరణ అంబేద్కర్ హాల్ లో జరిగిన మహా కవి కాళోజి జయంతి, తెలుగు బాషా దినోత్సవం లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రజాకవి కాళోజి నారాయణరావు రచనలు ప్రజలలో చైతన్యం రేపాయని, ఆయన సాహిత్యం సమాజానికి దిశానిర్దేశం చేసిందని, అతను ఒక ప్రాంతానికో, ఒక తత్వానికో కట్టుబడని మహా కవియని, అంతకు మించి విశ్వ మానవతా వాదియని అన్నారు. విశిష్ట అతిథి హనుమకొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి డా. పట్టాభి రామారావు మాట్లాడుతూ కాళోజీ బానిసత్వాన్ని ఎప్పుడూ సహించ లేదని, ఆధిపత్యా న్ని ధిక్కరిస్తూ, ఒక్క సిరా చుక్క లక్షలాది మెదళ్లకు కదలిక అంటూ తన రచనల ద్వారా చైతన్యాన్ని నింపాడని, న్యాయవాదుల కు, విద్యార్థులకు కాళోజి స్ఫూర్తి అవసరమని అన్నారు. విశేష అతిథి ప్రొఫెసర్ బన్న ఐలయ్య మాట్లాడుతూ కాళోజి కవిత్వం లోని ప్రజాస్వరం గురించి, కవిత్వం లోని అసమానతల గూర్చి, ప్రజా కవిత్వం గూర్చి పెద్ద పోరాటమే చేశారని అన్నారు. వారు జీవత పర్యంతం ప్రజల పక్షపాతిగా నిలబడి ఆధిపత్య భావాన్ని అన్యాయాన్ని సహించని వారి వ్యక్తిత్వం గురించి, తెలంగాణ భాషా ప్రత్యేకత గూర్చి కాళోజీ చేసిన ధిక్కార పోరాటాన్ని సాధికారికంగా విశ్లేషించారు. వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు సుధీర్ వలుస మాట్లాడుతూ కాళోజీ ప్రజల భాషకు అండగా నిలిచి, తెలంగాణ భాషకు పట్టం కట్టినాడని, నా గొడవ అంటూనే నరులందరి బాధను అడుగడుగున నిక్షిప్తం చేసినాడని అన్యాయాలపై అలుపన్నది లేక తిరుగబడి అహర్నిశలు మానవతా వాదంతో మనుగడ సాగించి తెలంగాణ ప్రజల హృదయాలలో శాశ్వతంగా నిలిచారని అన్నా రు. మహాకవిగా, మానవీయు డుగా నిలిచి పోయాడని కొనియాడారు. తెలుగు బాషా దినోత్సవం సందర్భంగా కాకతీయ యూనివర్సిటీ సీనియర్ విశ్రాంత తెలుగు ప్రొఫెసర్ బన్న ఇలయ్య ను ఇరు జిల్లాల ప్రధాన న్యాయ మూర్తులు, బార్ అసోసియేషన్ నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. తెలుగు బాషా విశిష్టతను, భాష లోని కమ్మ ధనాన్ని గుర్తించి కార్యక్రమం ఏర్పాటు చేయడమే కాకుండా నాలాంటి వాళ్ళను సన్మానం చేయడం గొప్ప విషయమని, ఈ సత్కారం నాకు కాదని తెలుగు బాషకని బన్న ఐలయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ కౌన్సిల్ సభ్యులు భైరపాక జయాకర్, వరంగల్ బార్ అసోసి యేషన్ ఉపాధ్యక్షులు మైదం జయపాల్, వరంగల్, హనుమకొండ బార్ ప్రధాన కార్యదర్శులు డి. రమాకాంత్, కొత్త రవి, మహిళా జాయింట్ సెక్రటరీలు నాగేంద్రమణి, రేవూరి శశిరేఖ, వరంగల్ బార్ జాయింట్ సెక్రటరీ ముసిపట్ల శ్రీధర్ గౌడ్, గ్రంధా లయ కార్యదర్శులు గుండా కిషోర్, వెంకటేష్, హను మకొండ కోశాధికారి చింతా సాంబశివరావు, ఆశీర్వా దం, కార్యవర్గ సభ్యులు ఇజ్జగిరి సురేష్, మర్రి రాజు, ఇరు జిల్లాల బార్ అసోసియేషన్ల సభ్యులతో పాటు ఇరు జిల్లాల న్యాయమూర్తులు, న్యాయవాదులు సహోదర రెడ్డి, తీగల జీవన్ గౌడ్, జలేందర్ రెడ్డి, సాయిని నరేందర్, జన్ను పద్మ, ఉమ గౌడ్, రాగిణి రాజ్ తదితర న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎల్లాపూర్ గ్రామంలో ఘనంగా ప్రజా కవి కాళోజి జయంతి



**హన్మకొండ సెప్టెంబర్ 09(పిసిడబ్ల్యు న్యూస్):** తెలంగాణ ప్రజా కవి కాళోజి జయంతి సందర్భంగా వరంగల్ మునిసిపాలిటీ 65 వ డివిజన్ ఎల్లాపూర్ గ్రామంలో వీరబోయిన తిరుపతి ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమ కారు లు వివిధ పార్టీల నాయకులు, సామాజిక వాదులు, గ్రామ ప్రజలు ఘనంగా కాళోజి జయంతి ని నిర్వహించారు. ఈ సందర్భంగా వీరబోయిన తిరుపతి మాట్లాడుతూ తెలంగాణ తొలి పొద్దు కాళోజి అని అక్షర రూపం దాల్చిన ఒక సిరా చుక్క లక్ష మెదళ్ల కు కదలిక అంటూ వందేళ్ల కిందట పుట్టి వెయ్యేళ్లకు సరిపడా మెదళ్లను కదలించిన ఈ శతాబ్దపు మేటి కవి మన కాళోజీ అని ప్రజల బ్రతుకు కోసం కవిత్వం వ్రాసిన ప్రజాకవి, ప్రజల ఆత్మ గౌరవం కోసం హక్కులు అడిగిన ప్రజల మనిషి కాళోజి, తెలంగాణ ప్రజల యాస, భాషకు ఊపిరి పోసి స్వరాష్ట్ర కాంక్షను రగిలించి, తెలంగాణ ఉద్యమానికి ఊపిరి కాళోజి, తెలంగాణ ఉద్యమం నడిపిన ప్రజా వాది, మొత్తంగా తెలంగాణ జీవిత చలన శీలి కాళోజి, ఊపిరి ఉన్నంత వరకు, తన కలం ప్రజల కోసమై కవాతు చేసిందని అని కాళోజి ఉద్యమ స్ఫూర్తిని కొనియాడారు. ఇదే విధంగా ఈ కార్య క్రమంలో సీనియర్ నాయకులు ఎర్ర ప్రకాష్ మాట్లాడుతూ తన కలంతో సమాజాన్ని మేలుకొలిపి తన అక్షరాలతో తెలంగాణ ప్రజలను ఎంతో చైతన్యం చేసి తన త్యాగానికి స్ఫూర్తిగా సామాజిక తెలంగాణ వర్ధిల్లాలి అని కాళోజి త్యాగాన్ని సామాజిక సేవను గుర్తు చేశారు. గ్రామ మాజీ ఎంపిటిసి కల్వచర్ల సుదర్శన్ మాట్లాడుతూ పుట్టుక చావు కాళోజీ ది కానీ జీవితాంతం సమాజం కోసం తెలంగాణ కోసం బ్రతికి పోరాటం చేశాడని అని కాళోజి యొక్క గొప్ప తనాన్ని వివరించారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ దేవన బోయిన కుమారస్వామి మాట్లాడుతూ కాళోజి తను రాసిన అక్షరాలతో ఎంతో మందిని చైతన్యం చేసి తన అక్షర తూటాలతో తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమ కారులను తయారు చేసి ప్రత్యేక రాష్ట్ర సాధనలో కాళోజీ పాత్ర ప్రత్యేక మని కాలేజీ యొక్క గొప్పతనాన్ని వివరించారు. ఈ సందర్భంగా జై భీమ్ వేణు మాట్లాడుతూ కాలోజీ ఆలోచనలను సమాజంలో నిత్యం కొనసాగించాలని. కాళోజి పోరాటాన్ని యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ పాడి రామకృష్ణారెడ్డి, గంగిళ్ళ భాస్కర్ రెడ్డి, సీనియర్ నాయకులు రేణుకుంట్ల రాజయ్య, నేదునూరి సాంబయ్య, గోలి విద్యాసాగర్ రెడ్డి, గోపరాజు కుమారస్వామి, గాజుల రాజు, బొర్ర తిరుపతి, మెడికల్ షాపు రాజు, వీరబోయిన తిరుపతి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

# వర్ష బాధిత కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన మంత్రి సీతక్క







**ములుగు, సెప్టెంబర్ 9 (పిసిడబ్ల్యూ న్యూస్):**ఇటీవల కురిసిన భారీ వర్షాల వలన నష్టపోయిన కుటుంబాలకు ప్రభుత్వం తో పాటు సేవా సంస్థలు కూడా తోడ్పాటు అందిస్తున్నాయి. ములుగు జిల్లాలో 495 కుటుంబాలకు యునైటెడ్ వే, ఇన్ఫోసెస్ సంస్థల ఆధ్వర్యంలో నిత్యవసర సరుకుల పంపిణీ జరుగగా, గోవిందరావుపేట మండలంలోని ప్రాజెక్టు నగర్ పరిధిలోని 149 కుటుంబాలకు మంత్రి ధనసరి అనసూయ సీతక్క స్వయంగా సరుకులు పంపిణీ చేశారు.బియ్యం, పప్పులు, నూనె, గోధుమ పిండి, సబ్బులు తదితర వస్తువులు అందజేసిన సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ – "వర్షాల వలన నష్టపోయిన బాధిత కుటుంబాలకు తక్షణ సహాయం అందించడం అవసరం. ఏ ఒక్కరూ ఆహారం లేక ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకుంటున్నాం. రైతుల పంటల నష్టం విషయంలో కూడా ప్రభుత్వం సహాయం అందించడానికి కృషి చేస్తోంది. ఇలాంటి సమయంలో సేవా సంస్థలు ముందుకు రావడం అభినందనీయం" అన్నారు.ఈ కార్యక్రమంలో యునైటెడ్ వే, ఇన్ఫోసెస్ సంస్థల ప్రతినిధులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# వరంగల్ జిల్లా ప్రైవేట్ పిఈటి అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా ఎన్నికైన వజ్జ రాజేష్



**నర్సంపేట, సెప్టెంబర్ 09 (పీసీడబ్ల్యూ న్యూస్):** వరంగల్ జిల్లా ప్రైవేట్ వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు పరికి ప్రశాంత్ అధ్యక్షతన గీతాంజలి డిజి స్కూల్ లో జరిగిన వరంగల్ జిల్లా ప్రైవేట్ వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం సర్వసభ్య సమావేశంలో వరంగల్ జిల్లా ప్రైవేట్ పిఈటి అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా విజ్డమ్ హైస్కూల్ పిఈటి వజ్జ రాజేష్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ మేరకు వరంగల్ జిల్లా ప్రైవేట్ పిఈటి అధ్యక్షులు పరికి ప్రశాంత్, ప్రధాన కార్యదర్శి యాట రవికుమార్ ముదిరాజ్, కోశాధికారి కరాటే భవాని చంద్ నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వరంగల్ జిల్లా ప్రైవేట్ పిఈటి అసోసియేషన్ నూతన ఉపాధ్యక్షులు వజ్జ రాజేష్ మాట్లాడుతూ నాకు ఈ అవకాశం కల్పించిన అసోసియేషన్ పెద్దలకు బాధ్యులకు సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ యొక్క బాధ్యతను క్రమశిక్షణతో అసోసియేషన్ అభివృద్ధికి, క్రీడాకారులు మరియు క్రీడారంగం అభివృద్ధికి కృషి చేస్తానని తెలియజేశారు.ఈ యొక్క కార్యక్రమంలో వరంగల్ జిల్లా ప్రైవేట్ పిఈటి అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఇటుకాల దేవేందర్,కందకట్ల సతీష్, ఇరుగడుదిండ్ల వెంకటరత్నం, సహాయ కార్యదర్శిలు ఓరుగంటి మహేష్ కుంట విజేందర్ యాదవ్ ఉరుసుల శేఖర్ యాదవ్, సాంస్కృతిక కార్యదర్శి పుల్లూరి సుమన్ గౌడ్, మీడియా కార్యదర్శి సిరపురపు మహేష్ మరియు కమిటీ సభ్యులు మహమ్మద్ రియాజుద్దీన్,దుగ్గి సురేష్ పాల్గొన్నారు.

# మురికి నీరు మూసీ నదికి నిధులు వస్తాయి?

**• పదవి విరమణ ఉద్యోగులకు నిధులు లేవని చేతులు చేస్తారు.**

**• ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఆర్టీసీ పదవి విరమణ వృద్ధ ఉద్యోగులకు నిధులు మంజూరు చేయండి**



**తొర్రూర్ ప్రతినిధి,ఆగస్టు 9 (పీసీడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా, తొర్రూరు మండల కేంద్రంలోని అతిధి గృహం ప్రాంతంలో మంగళవారం తొర్రూర్ టీ జి ఎస్ ఆర్ టి సి డిపో ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సమావేశం జి,ఆర్,చంద్రయ్య అధ్యక్షతన జరిగింది. కార్యదర్శి పంజాల వెంకన్న మాట్లాడుతూ 2017 నుండి రావాల్సిన ఆర్పీఎస్ ఏరియాస్ మరియు లీవ్ ఇన్కేస్మెంట్ ఏరియాస్ పే స్కేల్ డిఫరెంట్ ఏరియాస్ మరియు అయ్యర్ పెన్షన్ అతి త్వరలో అందరికీ ఇవ్వాల్సిందిగా కూడా ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. మాకు రావలసిన బకాయిలను మాత్రమే అడుగుతున్నామని వేరే ఇతర డిమాండ్లను చేర్చడం లేదు. ఇప్పటికే ఎంతోమంది పదవి విరమణ ఉద్యోగులు కాలం చేయగా అనారోగ్యంతో మంచం పట్టిన వారు ఎందరో ఉన్నారు. పిల్లల చదువులు వివాహాలు లేక అప్పులు తెచ్చే వీలు లేక మదనపడుతూ కాలంవెళ్ళ దీయాల్సిందేనా అంటున్నారు. ప్రభుత్వ అధికారులు నిధులను అందించి మా బకాయిలను వెంటనే విడుదల చేసి బ్రతికున్న వారి ప్రాణాలను కాపాడమని కోరుతున్నరు. ఈ సమావేశానికి రిటైర్డ్ ఉద్యోగులు ఎక్కువ మొత్తంలో పాల్గొనడం జరిగినది.

# మనో వేదనకు గుర్రై యువకుడు మృతి




**హన్మకొండ సెప్టెంబర్ 09(పిసిడబ్ల్యు న్యూస్):** కాత్రేపల్లి గ్రామము శాయం పేట మండలానికి చెందిన మృతుడు మిరియాల నరేష్ వయస్సు 20 సంవత్సరాలు వృత్తి డ్రైవర్ గా పని చేస్తున్నాడు ఇతను ఒక అమ్మాయిని రెండు సంవత్సరాలుగా ప్రేమించుకుని గత 15 రోజుల క్రితం ఎవరికి తెలియకుండా హన్మకొండ కుమార్ పల్లి లో తన ఇంట్లో పెళ్లి చేసుకున్నారని, అయితే అమ్మాయి తనకు ఇష్టం లేకున్నా బెదిరించి తనని పెళ్లి చేసుకున్నాడని చెప్పి పోలీస్ స్టేషన్లో పిటిషన్ ఇచ్చి, మళ్లీ జోలికి రావద్దని బెదిరించి మనో వేదనకు గురిచేసిన అమ్మాయి, అమ్మాయి తల్లి రజిత అమ్మాయి మరియు అమ్మాయి పెదనాన్న సాంబయ్యల పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హనుమకొండ ఇన్స్పెక్టర్ మచ్చ శివకుమార్ తెలిపారు.



## పిసిసి అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపిన సుడా చైర్మన్... ...

**హైదరాబాద్,సెప్టెంబర్09(పీసీడబ్ల్యూ న్యూస్):**పిసిసి అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా హైదరాబాద్ లో పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను కలిసి సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ నరేందర్ రెడ్డి తో మాట్లాడుతూ ఈ నెల 15 వ తేదీన కామారెడ్డిలో జరిగే బహిరంగ సభకు కరీంనగర్ నుండి భారీగా తరలి రావాలని చెప్పారని అన్నారు. కరీంనగర్ లో నాయకులంతా ఒక్క తాటిపై పనిచేయాలని కార్యకర్తలలో కన్ఫ్యూజ్ క్రియేట్ చేయవద్దని ఎవ్వరికి వారు టికెట్లు మీకే ఇస్తాం అని ఇష్టానుసారంగా ప్రకటించవద్దని ఆవ్యవహారమంతా అధిష్టానం చూసుకుంటుందని చెప్పారని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.

## రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా కాళోజి జయంతి వేడుకలు



**పెద్దపల్లి సెప్టెంబర్ 09 (పిసిడబ్ల్యూన్యూస్):**రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ప్రజా కవి కాళోజీ 111వ జయంతి ఉత్సవాన్ని (తెలంగాణ తెలుగు భాష దినోత్సవం) ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనరేట్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ తెలంగాణ యాసలో సామాజిక రచనలు చేసి ప్రజలను చైతన్యపరిచి, సామాజికంగా మేల్కొల్పిన గొప్ప ప్రజాకవి కాళోజి గారు అని ఆయన సేవలను గుర్తించి ప్రభుత్వం పద్మవిభూషణ్ బిరుదు తో గౌరవించిందన్నారు. కాళోజి గారి జీవితం అందరికి స్ఫూర్తిదాయకమని ఆయన సాహిత్యం ఉద్యమ సాధనలో స్ఫూర్తిని నింపిందని, అన్నివేళలా ఆదర్శం అని అన్నారు.అడ్మిన్ ఇంచార్జ్ ఏసీపీ శ్రీనివాస్, ఏవో శ్రీనివాస్, ఆర్ఐ లు దామోదర్, శ్రీనివాస్, మల్లేశం, వివిధ వింగ్స్ ఇన్స్ స్పెక్టర్లు, సీపీఓ సూపరిండెంట్లు, సిబ్బంది, ఇతర పోలీస్ సిబ్బంది వున్నారు.

## ప్రెస్‌క్లబ్ నిర్మాణ పనులను పరిశీలించిన ఎంపీడీవో



**గంగాధర, సెప్టెంబర్ 9(పిసిడబ్ల్యూ న్యూస్):**కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలో గంగాధర మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రెస్ క్లబ్ భవన నిర్మాణ పనులను ఎంపీడీవో దమ్మని రాము, ఎంపీఓ గౌరీ రమేష్ మంగళవారం పరిశీలించారు. మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ నిర్మాణ పనులు పూర్తయితే ప్రెస్ మీట్ లు పెట్టడానికి అనువుగా ఉంటుందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సహకారంతో భవన నిర్మాణ పనులు చేస్తున్నట్లు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు జారతి రాజిరెడ్డి తెలిపారు. ప్రెస్ క్లబ్ నిర్మాణానికి ప్రత్యేక చొరవ చూపుతున్న ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రాజిరెడ్డి, సభ్యులను ఎంపీడీవో, ఎంపీ ఓ అభినందించారు. ఇక్కడ పంచాయతీ కార్యదర్శి జిల్లెల్ల లచ్చయ్య తదితరులు ఉన్నారు.

# కష్టాల్లో ఉన్న పేదలను ఆదుకోవడమే సర్కార్ లక్ష్యం...

**● 62 మందికి రూ.19.97 లక్షల విలువ చేసే చెక్కులు పంచిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి...**

**తిమ్మాపూర్,సెప్టెంబర్09(పీసీడబ్ల్యూ న్యూస్):**ప్రభుత్వవైద్యపరమైన ఇబ్బందుల్లో ఉన్న పేదలకు చేదోడు వాదోడుగా ఉండాలనే ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) నుంచి ఆర్థిక సహాయం అందజేస్తున్నదని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వెల్లడించారు. మంగళవారం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్ లో తిమ్మాపూర్ మండలానికి చెందిన 62 మందికి 19.97 లక్షల రూపాయల విలువ చేసే చెక్కులతోపాటు మరో 17 మందికి కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు.



ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజలకు మేలు చేయడం, కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవడం ప్రభుత్వ లక్ష్యమని, అందులో భాగంగానే సీఎంఆర్ఎఫ్ నుంచి సహాయాలు అందజేస్తున్నదని వివరించారు. వైద్యం కోసం ఖర్చు పెట్టిన మొత్తాన్ని ప్రభుత్వం పూర్తిస్థాయిలో ఇవ్వలేకున్నా కొంత మేరకు ఆర్థికంగా వెసులుబాటు కల్పిస్తున్నదని ఆయన వివరించారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదని గుర్తు చేశారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం, 200 యూనిట్ల లోపు విద్యుత్ వాడకం దారులకు ఉచిత విద్యుత్తు, చౌకధరల దుకాణాల ద్వారా దొడ్డు బియ్యానికి బదులు సన్న బియ్యం పంపిణీ అందజేస్తూ పేదల కడుపులు నింపుతున్నామన్నారు. ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతున్న రాష్ట్ర ప్రభుత్వానికి అండగా ఆదరణ చూపించాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి కోరారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండారి రమేశ్, బ్లాక్ కాంగ్రెసి అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు, శ్రీగిరి రంగారావు, కుంట రాజేందర్ రెడ్డి, గోపు మల్లారెడ్డి, మామిడి అనిల్ కుమార్, అనభేరి రాధాకిషన్ రావు, చింతల లక్ష్మారెడ్డి, బుధారపు శ్రీనివాస్, కొత్త తిరుపతిరెడ్డి,గంకిడి లక్ష్మారెడ్డి, మాచర్ల అంజయ్య, జి.సంపత్ రెడ్డి, గుంటి మల్లేశ్, పెంట వినోద్ కుమార్, కాసర్ల సంపత్, వీర చంద్రారెడ్డి, కంది అశోక్ రెడ్డితోపాటు వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యూరియా పాపం అంతా బీజేపీదే..

**● బండి సంజయ్, కిషన్ రెడ్డి బేషరత్‌గా తెలంగాణ రైతులకు క్షమాపణలు చెప్పాలి.. ● లేదా రైతన్నలతో కలిసి బిజెపి నేతల ఇల్లను ముట్టడిస్తాం.. ● జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్.**

**కరీంనగర్,సెప్టెంబర్09(పీసీడబ్ల్యూ న్యూస్):**తెలంగాణ రాష్ట్రానికి యూరియా అందించడంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మరియు రాష్ట్రానికి చెందిన బిజెపి ఎంపీలు ఎమ్మెల్యేలు వివక్ష చూపుతున్నారని విమర్శిస్తూనేడు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్ కాంగ్రెస్ నేతలతో కలిసి డిసిసి కార్యాలయంలో పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పులి ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ..తెలంగాణకి కేంద్రం కేటాయించిన యూరియా 9.8 లక్షల టన్నులు, మళ్లీ మాట మార్చి ఇస్తానన్న యూరియా 8.3 లక్షల టన్నులు అదే కేంద్రం చివరికి తెలంగాణ రైతాంగానికి పంపిణీ చేసిన యూరియా ఐదు పాయింట్ 32 లక్షల టన్నులు అంటే దీని అర్థం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మైన కాంగ్రెస్ ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురావాలని కుట్రతో బిజెపి బిఆర్ఎస్ ఆడుతున్న కుట్ర లో భాగంగా రైతన్నలతో నాయకులే ధర్నాలు చేపిస్తున్నారు. అదేవిధంగా మీ ప్రధానమంత్రి మోడీ ఇచ్చిన మాట ప్రకారం 2022లో మేక్ ఇన్ ఇండియాలో భాగంగా పూర్తిస్థాయిలో ఎరువుల ఉత్పత్తి దేశంలోనే చేస్తామని చెప్పిన ప్రధాని మోడీ 2025లో ఎందుకు యూరియా కొరతను సృష్టించా రో కేంద్ర మంత్రి బండి సంజయ్ సమాధానం ఇవ్వాలి.. రామగుండంలో ఎరువుల ఉత్పత్తి చేసినట్లయితే తెలంగాణకి కావలసిన యూరియా మొత్తం ఉత్పత్తి ఇక్కడే జరిగేది కానీ కుట్రలో భాగంగా ప్రజా ప్రభుత్వానికి వ్యతిరేకత రావాలనే ఒకే ఒక కారణంతో తెలంగాణలో యూరియా కొరత బీజేపీ నాయకులెస్ కృత్రిమ




కొరత సృష్టిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ పక్షాన ఒక కార్యకర్తలుగా మేము ఏమంటున్నామంటే రైతన్నలరా అధైర్య పడకండి మీతో కలిసి మీమొస్తాం తక్షణమే యూరియా కొరత తీర్చకపోతే కేంద్రమంత్రి బండి సంజయ్ క్యాంప్ ఆఫీస్ తో పాటు బిజెపి నాయకుల ఇల్లు ముట్టడిస్తామని వారి ఇంటి ముందు ధర్నా చేస్తామని కథలు రావాలని పిలుపునిస్తున్నాం, గతంలో 10 సంవత్సరాలు టిఆర్ఎస్ పాలనలో ఎందుకు యూరియా కొడతారా లేదో కేంద్ర ప్రభుత్వం చెప్పాలి అంటే అప్పుడు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఉన్నప్పటికీ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పటికీ కొరత లేని యూరియా ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మాత్రమే ఎందుకు వస్తుందో తెలంగాణ రైతాంగం గుర్తించాలి దయచేసి తెలంగాణ రైతన్నలారా బిజెపి బీఆర్ఎస్ నాయకులను ఎక్కడికక్కడ నిలదీయండి..తెలంగాణ రాష్ట్రంలో 8 మంది ఎంపీలను ఎనిమిది మంది ఎమ్మెల్యేలను ఇద్దరు ఎమ్మెల్సీలను తెలంగాణ ప్రజలు అందిస్తే కేవలం రైతులకు అందించాల్సిన యూరియా విషయంలో కూడా కనీస సరఫరా అందించలేక పోతే మీరందరూ ఎందుకు ఉన్నారు చెప్పాలి ప్రభుత్వ సంక్షేమ పథకాల విషయంలో చిన్న తప్పు దొర్లితే ప్రశ్నించే బండి సంజయ్ తెలంగాణ రైతాంగ మొత్తం సంక్షోభంలో పడిపోతా ఉంటే మీ సంవత్సరం మంత్రి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కేంద్ర సహాయ మంత్రిగా బండి సంజయ్ కుమార్ ఏం చేస్తున్నారు తెలంగాణ రైతాంగానికి తక్షణమే సమాధానం చెప్పాలి కానీ డిమాండ్ చేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ని 3 సార్లు కరీంనగర్ ఎంపీగా గెలిపించినప్పటికీ ఆయన కరీంనగర్ జిల్లా ప్రజలకు చేసింది ఏమీ లేదు, గత కొన్ని రోజులుగా రైతులు యూరియా గురించి ఆందోళన చెందుతుంటే ఇక్కడ ఉన్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మీరు ఏం చేస్తున్నారు అని, తెలంగాణలో ఉన్న రైతుల బాధలు మీకు కనిపించడం లేదా అని ప్రశ్నిస్తున్నాము. తెలంగాణ రాష్ట్ర ప్రజలు 8 మంది బీజేపీ ఎంపీలను, 8 మంది ఎమ్మెల్యేలను అదే విధంగా ఇద్దరు ఎమ్మెల్సీలను గెలిపిస్తే మీరు తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నారు, పక్కనున్న ఆంధ్ర రాష్ట్రానికి మరియు బిజెపి పాలిత రాష్ట్రాలకు యూరియాను సరఫరా చేస్తున్న బిజెపి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి ఎందుకు యూరియా అందించడం లేదు.తెలంగాణ రైతన్నలు యూరియా కోసం దినమంతా క్యూ లైన్లు కడుతూ అవస్థలు పడుతుంటే బిజెపి పార్టీ ప్రజాప్రతినిధుల కండ్లకు కలిగించడం లేదా, గతంలో రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా కేంద్రంలో బిజెపి అధికారంలో ఉంది అప్పుడు రాష్ట్రానికి యూరియా కొరత లేదు, ఇప్పుడు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కొనసాగుతుంది, అయితే గత ప్రభుత్వంలో లేని యూరియా కొరత ఇప్పుడు ఎందుకు సృష్టిస్తున్నారో, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పై, తెలంగాణ రాష్ట్ర రైతాంగం పై ఎందుకు వివక్ష చూపుతున్నారో తెలంగాణ రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని, ఈ విధమైన వివక్ష చూపడం పట్ల బీజేపీ నాయకులు వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రజలకు రైతాంగానికి క్షమాపణ చెప్పాలి లేకుంటే త్వరలోనే కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పక్షాన పక్షాన బీజేపీ నాయకుల ఇండ్ల ముట్టడి చేపడతామని హెచ్చరిస్తున్నాం అని అన్నారు.ఈ పత్రికా విలేఖరుల సమావేశంలో నగర కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగంపల్లి బాబు, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రామిడి రాజిరెడ్డి, రామిడి తిరుపతిరెడ్డి, , నాయకులు కుంభాల రాజకుమార్ నూనె గోపాల్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ నాయకులు సాయిరి దేవన్న వరాహల చారి గుండా మల్లేష్ వంగల విద్యాసాగర్ టేల భూమన్న కోల రమేష్ బండిపల్లి ప్రవీణ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజాకవి కాళోజి జయంతి వేడుకలు



**గంగాధర, సెప్టెంబర్ 9(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని మధురానగర్‌లో ఎన్. ఎస్. ఎస్. ఆధ్వర్యంలో ప్రభుత్వం జూనియర్ కళాశాల, గంగాధర లో ప్రజాకవి కాళోజి నారాయణ రావు జయంతి ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ ఎ. సత్యనారాంజనేయ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.తధానంతరం ప్రిన్సిపాల్ గారు మాట్లాడుతూ కాళోజి నారాయణ రావు ప్రజా కవి, స్వాతంత్ర్య సమరయోధుడు,తెలంగాణా భాషా ఉద్యమకారుడు, ఫాసిస్ట్ వ్యతిరేక కార్యకర్త. నిజాం నిరంకుశ పరిపాలనకు వ్యతిరేకంగా పోరాడాడు.ఆయన కవిత్వం నా గొడవ తో సమకాలిన సామాజిక, రాజకీయ, సాంస్కృతిక అంశాలపై స్పష్టంగా, నిర్మొహమాటం గా గోంతేత్తారు.తెలంగాణ భాషా దినోత్సవంను సెప్టెంబర్ 09 వ తేదీన కాళోజి గారి జయంతిని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది అని పేర్కొన్నారు.తెలంగాణ యాస, భాషా, సంస్కృతి ని, ప్రపంచ నలు మూలల వ్యాప్తి చెందేలా చేసారని కొనియాడాడు.ఈ కార్యక్రమం లో ఎన్ ఎస్ ఎస్ పి ఓ, ఎల్. సురేష్, కళాశాల అధ్యాపక బృందం జె. ఇందూర, పి. ఇందిరా, ఎ. రాజు, జి. రాజమహేందర్ రెడ్డి,టి. శేఖర్,బి.మనోహర్, ఎ. రాజు,నాన్ టీచింగ్ సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# జల్సా రహ్మతుల్ లీల్ ఆలమీన్‌ను విజయవంతం చేయండి

**● నగర ఎంఐఎం అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్..**





**కరీంనగర్ టౌన్ సెప్టెంబర్ 09(పిసిడబ్ల్యూ న్యూస్):** మహమ్మద్ ప్రవక్త జన్మదిన మహోత్సవాన్ని పురస్కరించుకొనిఈనెల 13న ఎంఐఎం పార్టీ ప్రధాన కార్యాలయం హైదరాబాద్ దారుసలాంలో నిర్వహించ తలపెట్టిన జల్సా రహమతుల్-లీల్-ఆలమీన్ ఆధ్యాత్మిక బహిరంగ సభను, కరీంనగర్ ఉమ్మడి జిల్లా నుంచి వందలాదిగా ఎంఐఎం శ్రేణులు హాజరై విజయవంతం చేయాలని, పార్టీ నగర అధ్యక్షుడు సభ్యుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ పిలుపు నిచ్చారు. ఈసందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ.. కరీంనగర్ ఉమ్మడి జిల్లా నుంచి సుమారు100 వాహనాలలో 500 మంది, కరీంనగర్ పట్టణం నుంచి 38 డివిజన్లలో ప్రతి డివిజన్ నుంచి 4కార్ల చొప్పున 125 వాహనాలలో దాదాపు 700 మంది ఎంఐఎం పార్టీ నాయకులు, డివిజన్ల అధ్యక్షులు, కార్యదర్శులు, క్రియాశీలక కార్యకర్తలు హైదరాబాద్ రావాలని కోరారు. ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ ఏడాది కూడా భారీ ఎత్తున క్రియాశీలక కార్యకర్తలను కూడగట్టి ఎక్కువ సంఖ్యలో వెళుతామని చెప్పారు. ఈకార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ, నాయకులు సయ్యద్ బర్కత్ అలీ, హాఫిజ్ మొయిజుద్దీన్ ఖాద్రి యూసుఫ్, ఆతిన, ఇబ్రహీం, అఖీల్ ఫిరోజ్, శర్ఫుద్దీన్, అజర్, మొహసీన్ మొహియుద్దీన్, సాజిద్, ఇస్మాయిల్, సలీం, ఆరిఫ్ అహ్మద్, మాజిద్ హుస్సేన్, మజారోద్దీన్, ఆవేజ్, షాకిర్ నష్రా, అబ్దుల్లా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



# ఎల్ఎండీ రిజర్వాయర్ గేట్ల ఎత్తివేత 4వేల క్యూసెక్కుల నీటి విడుదల...









## ● ఇక సాగు,తాగు నీటి సమస్యకు తావు లేదు : ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

**తిమ్మాపూర్,సెప్టెంబర్9(పీసీడబ్ల్యూ న్యూస్):**కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల పరిధిలోగల లోయర్ మానేరు డ్యామ్ (ఎల్ఎండి)కు ఎగువన ఉన్న మిడ్ మానేరు నుంచి భారీగా వరద నీరు వచ్చి చేరడంతో రిజర్వాయర్ వద్ద గల 10,11 నెంబర్ గల రెండు గేట్లను ఎత్తివేశారు. మంగళవారం సాయంత్రం మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, కరీంనగర్ సీపీ గౌస్ ఆలం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, ఎస్సారెస్పీ ఎస్సీ పెద్ది రమేశ్ తో కలిసి గేట్లు ఎత్తివేసి నీటిని విడుదల చేశారు. ఎల్ఎండీ రిజర్వాయర్ నీటి నిల్వ సామర్థ్యం 24.034 టీఎంసీలు కాగా, ఇటీవల కురిసిన ఎడతెరపిలేని వర్షాల వల్ల ఎగువ ప్రాంతం నుంచి భారీగా వరద నీటితో దీని సామర్థ్యం 23.516 టీఎంసీలకు చేరింది. ఫలితంగా నాలుగు వేల క్యూసెక్కులను దిగువ ప్రాంతాలకు విడుదల చేశారు. దీంతో కరీంనగర్ నుంచి సూర్యాపేట వరకు 9 లక్షల ఎకరాలకు సాగు నీరందడమే కాకుండా తాగునీటి చింత తీరనున్నది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, ప్రస్తుతం ఎల్ఎండీ రిజర్వాయర్ నిండుకుండలా ఉందని, ఇన్ ఫ్లో భారీగా వచ్చి చేరుతున్నదన్నారు. మరికొన్ని రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున వచ్చే సంవత్సరంలో సాగు,తాగు నీటి సమస్యలు తలెత్తడానికి అవకాశాలు లేవన్నారు. నీరు సమృద్ధిగా ఉండటం వల్ల పంటలు బాగా పండుతాయన్నారు. నీటిని ఏ మాత్రం వృధా చేసుకోకుండా ప్రతి నీటి బొట్టును రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. గేట్లు ఎత్తి నీటిని దిగువ ప్రాంతానికి విడుదల చేయడం సంతోషకరంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సారెస్పీ కార్యనిర్వాహక ఇంజనీరు సదయ్య, ఉప కార్యనిర్వాహక ఇంజినీర్ శ్రీనివాస్, ఎఈఈలు గీతిక, సంజన,వంశీధర్, వెంకటేశ్, కిరణ్, కరీంనగర్ నగర ఏసీపీ వెంకటస్వామి,టూటౌన్ సీఐ సృజన్ రెడ్డి,తిమ్మాపూర్ సీఐ సదన్ కుమార్, తిమ్మాపూర్ ఎస్ఐ కె.శ్రీకాంత్ గౌడ్, లేక్ వ్యూ ఎస్ ఐ బి. రమేశ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్ఐలు బండారి రమేశ్, సుధగోని లక్ష్మినారాయణ గౌడ్,ఒగ్గు దామోదర్, మోరపల్లి రమణారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, శ్రీగిరి రంగారావు, కుంట రాజేందర్ రెడ్డి, గోపు మల్లారెడ్డి, మామిడి అనిల్ కుమార్, చింతల లక్ష్మారెడ్డి, బుధారపు శ్రీనివాస్, కొత్త తిరుపతిరెడ్డి, గంకిడి లక్ష్మారెడ్డి, మాచర్ల అంజయ్య, ముక్కిస రత్నాకర్ రెడ్డి, చెప్యాల శ్రీనివాస్,శ్రీకాంత్, జి.సంపత్ రెడ్డి, కంది అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజల ఉద్యమ ప్రతిధ్వని కాళోజి

## ● గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. సునీత ● గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలు

**ఖమ్మం, సెప్టెంబర్ 9 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి) :** తెలంగాణ ప్రజల ప్రతీ ఉద్యమం యొక్క ప్రతిధ్వనిగా కాళోజి నారాయణరావు కొనియాడబడతాడని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. సునీత అన్నారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకొని మంగళవారం తెలంగాణ తెలుగు భాషా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్



ఎం. సునీత విద్యార్థినులు, అధ్యాపకులతో కాళోజి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. సునీత మాట్లాడుతూ.. కాళోజీ నారాయణరావు సెప్టెంబరు 9, 1914 జన్మించి, నవంబరు 13, 2002న మరణించారన్నారు. కాళోజి తెలంగాణ ప్రజల ప్రతీ ఉద్యమం యొక్క ప్రతిధ్వనిగా కొనియాడబడతాడన్నారు. ఆయన రాజకీయ, సాంఘిక చైతన్యాల సమాహారం అన్నారు. పుట్టుక, చావులు కాకుండా బతుకంతా తెలంగాణ కిచ్చిన మహనీయుడు కాళోజి అన్నారు. నిజాం దమన నీతికి, నిరంకుశత్వానికి, అరాచక పాలనకి వ్యతిరేకంగా తన కలం ఎత్తి ప్రజాకవిగా చరిత్రలో మిగిలిపోయాడన్నారు. కాళోజి తెలంగాణ యాసకి చేసినటువంటి కృషి అభినందనీయమన్నారు. 1992లో కాళోజి భారతదేశ రెండవ అత్యున్నత పౌర పురస్కారం పద్మవిభూషణ్ పొందాడని కొనియాడారు. కాళోజీ నారాయణరావు 100వ జయంతి సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 9ని తెలంగాణ భాషా దినోత్సవంగా చేసి ఆయనను గౌరవించిందన్నారు. ఈ సందర్భంగా కళాశాల తెలుగు విభాగం అధ్యాపకులు విద్యార్థినులకు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు కవిత్వ, ఉపన్యాస, వ్యాసరచన పోటీలను నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు కళాశాల ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్ బహుమతులను అందజేశారు. కళాశాల తెలుగు విభాగ అధ్యాపకులు ఉషారాణి, లీల, రజిత, కళాశాల అధ్యాపక బృందం, అధ్యాపకేతర బృందం, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న బిజెపి

## 42 శాతం బీసీ రిజర్వేషన్లతో తక్షణమే స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని
## ఈనెల 11న కలెక్టరేట్ వద్ద ఆందోళన
## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కామ్రేడ్ ఓంకార్ పాత్ర పై ఈనెల 12న రాష్ట్ర సదస్సు
## - ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్

**నర్సంపేట,సెప్టెంబర్ 09(పీసీడబ్ల్యూ న్యూస్):** పాలకుల నిర్లక్ష్యంతో పేరుకుపోతున్న స్థానిక సమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గమని అందుకోసం క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి ఆందోళనలు చేపట్టాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ పిలుపునిచ్చారు. మహత్తర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తూ గందరగోళపరుస్తున్న తీరు పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని కోరారు. ఎంసిపిఐ(యు) నగర ముఖ్య కార్యకర్తల సమావేశం నగర కార్యదర్శి కామ్రేడ్ మాలోత్




సాగర్ అధ్యక్షతన వరంగల్ పార్టీ ఆఫీసులో జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ 42% బీసీ రిజర్వేషన్లపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు డ్రామాలాడుతున్నాయని బీసీలను మభ్యపెడుతూ కపటనాటకం ప్రదర్శిస్తున్నారని కాంగ్రెస్ బిజెపి టిఆర్ఎస్ పార్టీలకు బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే తమిళనాడు రాష్ట్రంలో వలె షెడ్యూల్ తొమ్మిదిలో చేర్చి 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయవచ్చని కానీ అది విస్మరించి రాజకీయ స్వార్థం కోసం ఆలోచిస్తున్నారని ఈ క్రమంలో స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించకుండా నిర్వీర్యం చేస్తూ నిధులు కేటాయించకుండా స్థానిక సమస్యలు పేరుకుపోయే విధంగా పరోక్షంగా కారణం అవుతున్నారని పేర్కొన్నారు. అందుకని తక్షణమే 42 శాతం బీసీ రిజర్వేషన్లతో స్థానిక ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 11న వరంగల్ కలెక్టర్ ఆఫీస్ వద్ద ఆందోళన చేపట్టనున్నట్లు తెలిపారు. వీర తెలంగాణ రైతాంగ పోరాట వారోత్సవాల్లో భాగంగా సెప్టెంబర్ 11 నుంచి 17 వరకు కార్యక్రమాలు చేపట్టాలని అలాగే అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ గారి శత జయంతి వార్షికోత్సవంలో భాగంగా తెలంగాణ రైతన్న సాయుధ పోరాటంలో ఓంకార్ పాత్రపై ఈనెల 12న తొర్రూరు లో రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నట్లు వామపక్ష పార్టీల రాష్ట్ర నేతలు హాజరవుతారని దాంతోపాటు ఈ నెల 17న తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవ ముగింపు ప్రదర్శన సదస్సు వరంగల్ పట్టణంలో జరుగుతుందని కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం సెప్టెంబర్ 12న జరిగే రాష్ట్ర సదస్సు ప్రచార కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నగర సహాయ కార్యదర్శి సుంచు జగదీశ్వర్ నగర నాయకులు ముక్కెర రామస్వామి గణిపాక ఓదెలు మహమ్మద్ మహబూబ్ పాషా మాలి ప్రభాకర్ అప్పనపురి నర్సయ్య తాటికాయల రత్నం పోలేపాక రవీందర్ దామెర రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు, పురుగు మందులు విక్రయించిన వ్యక్తిపై పీడీ యాక్ట్

**హన్మకొండ సెప్టెంబర్ 09(పిసిడబ్ల్యు న్యూస్):** నకిలీ విత్తనాలు, పురుగు మందులు విక్రయించిన వ్యక్తి పై వరంగల్ పోలీస్ కమిషనర్ పీడీ యాక్ట్ ఉత్తర్వులు జారీ చేశారు. వరంగల్ పోలీస్ కమిషన రేట్ పరిధిలో నకిలీ విత్తనాలు, పురుగు మందుల తో పాటు కాలం తీరిన పురుగు మందులను విక్రయించిన మెహదీ పట్నం ప్రాంతానికి చెందిన ముద్దంగుల ఆదిత్య పై వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ జారీ చేసిన పీడీ యాక్ట్ ఉత్తర్వు లను పరకాల ఇన్స్ స్పెక్టర్ క్రాంతి కుమార్ నిందితుడికి పరకాల జైలులో అందజేసి చర్లపల్లి జైలుకు తరలించా రు. పీడీ యాక్ట్ అందుకున్న నిందితుడు మరో ఆరుగురు నిందితుల తో




కలసి ఒక ముఠా ఏర్పడి కాలం తీరిన పురుగు మందులను ఫర్టిలైజర్ డీలర్ల నుండి తక్కువ డబ్బుకు కొనుగోలు చేయడంతో పాటు నకిలీ విత్తనాలు, పురుగు మందులను రైతులకు విక్రయిస్తూ పరకాల పోలీసులకు గత జూన్ 6 తారీఖున నిందితుడిని అరెస్ట్ చేశారు. ముఠా నుండి పోలీసులు సుమారు 63 లక్షల 622 వేల రూ.ల విలువ గల నకిలీ విత్తనాలు, పురుగు మందులను పోలీసులు స్వాధీనం చేసుకోవడం జరిగింది. నిందితుడిపై గతం లోను మట్టె వాడ పోలీస్ స్టేషన్ మూడు కేసులు, పరకాల పోలీస్ ఒక కేసు నమోదు కాబడ్డాయి. ఎవరైనా రైతన్నలను మోసం చేస్తూ నకిలీ విత్తనాలు, పురుగు మందులను విక్రయిస్తే వారిపై పీడీ యాక్ట్ న మోదుచేయడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ హెచ్చరించారు.

# మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలు సాగు- ఎకరానికి లక్షన్నర ఆదాయం

**మహబూబాబాద్ సెప్టెంబర్ 09(పిసిడబ్ల్యు న్యూస్):** మంగళవారం జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న మహబూబాబాద్, నెల్లికుదురు మండలాల్లో పంటలను పరిశీలించి జిల్లా లో రైతు లు మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలు సాగు చేస్తూ ఎకరానికి లక్ష రూపాయల ఆదాయం పొందుతున్నారన్నారు. జిల్లా లో అన్ని మండలాల్లో ఆయిల్ పామ్ సాగు, పండ్ల తోటలు, కూరగాయలు, మల్బరీ, పూలు, మునగ మొదలైన మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలు సాగు చేస్తున్నారు. రైతుల కు పలు సూచనలు చేసి, ఆయిల్ పామ్,కూరగాయలు, పండ్లు, పూలు, మునగ , మల్బరీ వంటి పంటలు సాగు చేయాలని, ప్రభుత్వ ప్రోత్సాహక రాయితీలు పొందాలని విజ్ఞప్తి చేశారు. ఈ క్షేత్ర సందర్శన లో రైతు లు రమేష్, డి.బాలు,నరేష్, యాకన్న , భిక్షం, పద్మ మరియు ఫీల్డ్ అధికారులు. కిషోర్ నర్మద. రాజుకుమార్ పాల్గొన్నారు.

# ఎంపీడీఓ కార్యాలయంలో కాళోజి నారాయణ రావు జయంతి



**ఖానాపూరం, సెప్టెంబర్ 09(పీసీడబ్ల్యూ న్యూస్):** ఖానాపురం మండల పరిషత్ కార్యాలయం ఖానాపూర్ లో కాళోజి నారాయణరావు జయంతి వేడుకలు ఎంపీడీఓ సునీల్ రాజు వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఎంపీడీఓ కార్యాలయ సింబ్బది మరియు తదితరులు పాల్గొన్నారు.

# వ్యాయమ ఉపాధ్యాయుడు ఆల్ ఇండియా స్టేట్ లెవెల్‌కి ఎన్నిక



**ఖానాపురం సెప్టెంబర్ 09(పీసీడబ్ల్యూ న్యూస్):** ఖానాపురం మండలం బుధారావుపేట హై స్కూల్‌లో పి.డి గా పనిచేస్తున్న కంజర్ల దేవేందర్ ( వ్యాయామ ఉపాధ్యాయుడు) ఆల్ ఇండియా సివిల్ సర్వీస్ గేమ్స్ లో స్టేట్ లెవల్ కి సెలెక్ట్ అయ్యాడు. వారిని పాఠశాల ఉపాధ్యని,ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

# 'కౌటిల్య'ద స్కూల్‌లో తెలంగాణ బాషా దినోత్సవం



**హన్మకొండ సెప్టెంబర్ 09(పిసిడబ్ల్యు న్యూస్):** ప్రజాకవి కాళోజీ నారాయణ రావు 111వ జయంతి ని పురస్కరించు కొని హన్మకొండ పట్టణం లోని 58 వ డివిజన్ వికాస్ నగర్ లో గల కౌటిల్య ద స్కూల్‌లో తెలంగాణ భాషా దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. విద్యార్థులు కాళోజి నారాయణ రావు చరిత్ర గురించి, వారు రాసిన కవితల గురించి, తెలంగాణలో కవుల, వారి పద్యాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ అశోక్ రెడ్డి, డైరెక్టర్ వర్మ, ప్రిన్సిపాల్ శాలిని, అంజనీ, అనిత, తెలుగు టీచర్లు శ్రీదేవి, వర్షిత, తేజస్విని, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పల్లెనిద్ర కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్

**యాదాద్రి సెప్టెంబర్ 09(పిసిడబ్ల్యు న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం వర్టూరు గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. పల్లె నిద్ర కార్యక్రమానికి వట్టూరు గ్రామానికి విచ్చేసిన బీర్ల ఐలయ్యకు గ్రామస్తులు పెద్ద ఎత్తున ఘనస్వాగతం పలికారు. మంగళహారతులు ఇచ్చి,డప్పు చప్పుల్లు, డోలు వాయిద్యాలు, కోలాటాలు మధ్య స్వాగతం పలికారు. పల్లె నిద్రలో భాగంగా గతంలో కేసీఆర్ పల్లె నిద్ర పేరుతో ఆడెపు యాదమ్మ - యాదయ్య, సుదర్శన్ కుటుంబాన్ని మరిచిపోయి వదిలేసిన ఆ దళిత కుటుంబానికి ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య భరోసాగా నిలిచి ఆ కుటుంబ ఇల్లును సందర్శించి ఇందిరమ్మ ఇల్లు ధ్రువపత్రం ఇచ్చారు. దళితవాడలో పల్లెనిద్రలో భాగంగా ఆ కుటుంబ సభ్యు లతో కలిసి సహపంక్తి భోజనం చేసి, అక్కడే బస చేసి ఉదయం మార్నింగ్ వాక్ లో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల ధ్రువపత్రాలు పంపిణీ చేసి ముగ్గు పోసి భూమి పూజ చేయనున్నారు.

# శ్రీ హిందూ కాలేజీలో ఘనంగా కాళోజి జయంతి వేడుకలు

**రామన్నపేట సెప్టెంబర్ 09(పిసిడబ్ల్యు న్యూస్):**రామన్నపేట మండలం శ్రీ హిందూ డిగ్రీ కళాశాల నందుకాళోజీ జయంతి వేడుకలు ఘనంగా జరిగినది ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ భాస్కరరావు మాట్లాడుతూ ప్రజా కవి కాళోజి నిజాం పాలనకు వ్యతిరేకంగా నా గొడవ కవితలు ప్రజల్లోకి వ్యాపింపజేసి తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రజల్లో నింపినారుఈ కార్యక్రమంలో మాజీ ఎంఈఓ బొడ్డు వెంకటేశం అధ్యాపకులు పాల్గొన్నారు




# ఘనంగా కాళోజి జయంతి వేడుకలు



**వాజేడు, సెప్టెంబర్ 9 (పీసిడబ్ల్యూ న్యూస్):** వాజేడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కాళోజీ జయంతి ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోయం ఆనందరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి వాజేడు మండల విద్యాధికారి తేజావత్ వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు ముందుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ కాళోజి నారాయణరావు తెలంగాణ మండలిక భాష కోసం చేసిన కృషిని తెలియజేశారు. కాలేజీ లాంటి మనస్తత్వం కలిసిన వ్యక్తులు అరుదుగా ఉంటారని ఆనందరావు అన్నారు. మరణంలో సైతం జీవించి ఉన్న వ్యక్తి కాళోజి నారాయణరావు గారు అని అన్నారు. కాళోజి మరణించిన తర్వాత తన శరీరాన్ని వైద్య కళాశాలకు అందించిన ఆయన గొప్పతనాన్ని విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం మండల విద్యాధికారి తేజావత్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కాళోజి చేసిన సమాజసేవను గుర్తు చేశారు భారతదేశ స్వాతంత్ర ఉద్యమంలో, నిజాం వ్యతిరేక ఉద్యమంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కాళోజి నారాయణరావు చేసిన పోరాటాన్ని విద్యార్థులకు వివరించారు. అప్పుడున్న సమైక్య పాలకులకు వ్యతిరేకంగా ఆయన రాసిన కవిత్వాన్ని విద్యార్థులకు వివరించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లిపోరిక స్వరూప్ సింగ్, మల్లయ్య, వెంకటరమణి ,ఆనంద్ శ్రీకాంత్, కుమార్ బాబు కంచు ప్రభాకర్, రాజేష్ షిండే, వస్యతదితరులు పాల్గొన్నారు

# కల్పన ఆత్మహత్యకు కారణమైన వారిపై తక్షణమే శిక్షించాలి





**నర్సంపేట, సెప్టెంబర్ 09(పీసీడబ్ల్యూ న్యూస్):** నల్లబెల్లి తాసిల్దార్ కార్యాలయం లోని జూనియర్ అసిస్టెంట్ వాంకుడోతు కల్పన ఆత్మహత్యకు కారణమైన కాంగ్రెస్ పార్టీ నాయకులను అధికారులను తక్షణమే శిక్షించాలని కోరుతూ తహసిల్దార్ కార్యాలయం ముందు బైఠాయించి ధర్నా నిర్వహించిన బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బానోత్ సారంగపాణి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం లో మాజీ జెడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ. ప్రభుత్వ కార్యాలయాలను కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలుగా మార్చుకొని అక్రమ పనుల కోసం అధికారులను వేధిస్తున్నారు. గిరిజన మహిళ ఉద్యోగిని ఆత్మహత్య చేసుకుంటే ఇప్పటివరకు స్పందించని ఎమ్మెల్యే, ప్రభుత్వ ఉన్నత అధికారులు, జూనియర్ అసిస్టెంట్ కల్పన ఆత్మహత్యకు గల కారణాలను తన సూసైడ్ నోట్ లో స్పష్టంగా తెలియజేసినప్పటికీ నిందితులు పైన ఇప్పటివరకు కేసు నమోదు చేయకపోవడంతో ప్రభుత్వ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుంది.నిందితులుగా ఉన్న అధికార పార్టీ కాంగ్రెస్ నాయకులను కాపాడుతున్న అధికారులకు ప్రజాక్షేత్రంలో శిక్ష తప్పదు.నల్లబెల్లి తహసిల్దార్ కార్యాలయంలో కిందిస్థాయి ఉద్యోగులను వేధిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకుల పైన చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వ అధికారులు ఎందుకు భయపడుతున్నారో చెప్పాలి. జూనియర్ అసిస్టెంట్ వాంకుడోతు కల్పన తనకు కాంగ్రెస్ పార్టీ నాయకులతో ప్రమాదం ఉంది అని నన్ను లైంగికంగా వేధిస్తున్నారని ఎమ్మార్వో కి పలుమార్లు చెప్పిన నిర్లక్ష్యం వహించడమే కాకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులతో రాజీ పడాలని చెప్పడం, ఆమెను మానసికంగా కృంగాదీసింది. తోటి ఉద్యోగినికి ప్రమాదం ఉందని తెలిసి నిర్లక్ష్యం వహించిన ఎమ్మార్వో పైన కూడా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. తహసిల్దార్ కార్యాలయంలో డ్యూటీలో ఉండగానే ఆత్మహత్యాయత్నం చేసుకున్నా తోటి ఉద్యోగిని పట్ల ఉన్నతాధికారుల ఎందుకు ఇంత నిర్లక్ష్యం వహిస్తున్నారు.ఎలాంటి అనుమ తులు లేకుండా మైనింగ్, మట్టి మాఫియా చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులకు కొమ్ముకాస్తున్న రెవెన్యూ అధికారుల పైన తక్షణం చర్యలు తీసుకోవాలి.అధికరా పార్టీ నాయకుల అరాచకాలను ప్రశ్నించిన వారిపైన అక్రమంగా కేసులు బనాయిస్తు న్నారు.ఈ నియోజకవర్గం లోకాంగ్రెస్ పార్టీ నాయకులు మాత్రమే మట్టి దందా చేయాలని రెవిన్యూ ధికారులు పోలీసులు అనుమతులు ఇస్తున్నారు.కల్పన కేసును సుమోటోగా స్వీకరించి నిందితులను కఠినంగా శిక్షించాలి, ఆమెకు న్యాయం జరగాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు కక్కర్ల శ్రీనివాస్ గౌడ్, ఊడుగుల ప్రవీణ్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పాలెపు రాజేశ్వరరావు, మాజీ వైస్ ఎంపీపీ గందె శ్రీలత శ్రీనివాస్ గుప్తా , మాజీ సర్పంచ్ రాజారాం గారు, అమరేందర్ మాజీ ఎంపీటీసీ లక్ష్మీ క్లస్టర్ బాధ్యులు గందె శ్రీనివాస్ గుప్తా,బిఆర్టీయూ జిల్లా అధ్యక్షులు గోనె యువరాజు, మామిండ్ల మోహన్ రెడ్డి, లావుడియా తిరుపతి, జాటోత్ తిరుపతి, మండల పార్టీ నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం: ఎస్సై శ్రావణ్ కుమార్





**చిట్యాల, సెప్టెంబర్ 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండలం కైలాపూర్ గ్రామానికి చెందిన క్రీ.శే.సకినాల కుమారస్వామి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. కాగా మృతుడి జన్మదినాన్ని పురస్కరించుకొని 'కైలాపూర్ మిత్ర బృందం' ఆధ్వర్యంలో, ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్ సహకారంతో పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అంతే కాకుండా రక్తదాతగా నిలిచి యువకులకు ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ..ఆపద కాలంలో దాతలు ఇచ్చినటువంటి రక్తదానం ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఎంతోమంది ప్రాణాలను కాపాడుతుందన్నారురక్తం లేక ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్న వారికి రక్తదాన శిబిరాలు ఒక వరం లాంటివన్నారు. రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదాతలుగా నిలిచిన 30 మంది యువకులు, పోలీస్ కానిస్టేబుళ్లను, ఇంత మంచి రక్తదాన శిబిర కార్యక్రమాన్ని నిర్వహించిన నిర్వాహకులను అభినందించారు. ఆహ్వాన మేరకు రక్తదాన శిబిరంలో భాగస్వాములైన ప్రతి ఒక్క మిత్రునికి నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మధువంశీకృష్ణ, నాయకులు పువ్వాటి వెంకన్న, చింతల సుమన్, బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ అక్షయ్, స్టాఫ్ నర్స్ సౌజన్య, రాజ్ కుమార్, ఆకాష్, ల్యాబ్ టెక్నీషియన్స్ శ్రీకాంత్, సంధ్య, సంతోష్, రాజేందర్ నిర్వాహకులు చింతల మహేందర్, సకినాల రాకేష్, వేముల రాజు, వేముల హరీష్, బోయినీ అజయ్, బుదారపు రవీందర్, చింతల తిరుపతి, సకినాల కిరణ్, ప్రభాకర్ తదితర మిత్ర బృందం పాల్గొన్నారు.

# తొర్రూరులో చెరువు మత్తడి పునరుద్ధరణ

**4 సంవత్సరాల తరువాత నీరు నిల్వ**

**పాలకుర్తి ఎమ్మెల్యే మంగళవారం పరిశీలన**





**తొర్రూరు ప్రతినిధి, ఆగస్టు 9(పిసిడబ్ల్యూ న్యూస్):** పాలకుర్తి మండలంలోని జె. తొర్రురు గ్రామంలో నాలుగేళ్లుగా చెరువులో నీరు నిల్వ లేకపోవడంతో గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల చెరువు మత్తడి బలహీనపడటంతో నీరు ఆగకపోవడం, చెరువు ఉపయోగం లేకపోవడం జరిగింది.ఇటీవల ఇరిగేషన్ శాఖ ఓ మరియు యం నిధుల కింద రూ.17 లక్షలతో మత్తడి మరమ్మతు పనులు పూర్తి అయ్యాయి. ఈ క్రమంలో 4L కెనాల్ నుండి నల్లకుంట మీదుగా వచ్చిన నీరు జె. తొర్రురు చెరువులోకి చేరి మంగళవారం మొదటిసారిగా నిల్వ అయ్యింది. దీంతో చెరువు మత్తడి పూడికతో నిండిపోయి పునరుజ్జీవం పొందింది.గ్రామస్థుల ఆహ్వానం మేరకు పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మంగళవారం చెరువును సందర్శించారు. మత్తడి మరమ్మత్తు పనులను ప్రత్యక్షంగా పరిశీలించి, గ్రామస్థులతో మాట్లాడారు. ఆమె మాట్లాడుతూ – చెరువులు బలపడితేనే గ్రామాల వ్యవసాయం, పశుపోషణలు చక్కగా సాగుతాయి. చెరువుల పునరుద్ధరణకు ప్రాధాన్యం ఇస్తున్నాం. ప్రజలు సైతం సంరక్షణలో భాగస్వామ్యం కావాలి అని తెలిపారు.చెరువులో నీరు నిల్వ కావడంతో రైతులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ నీటితో సాగు సౌకర్యం కలుగుతుందని, పశువులకు తాగునీరు లభిస్తుందని ఆనందం వ్యక్తం చేశారు.ఎమ్మెల్యే వెంట మార్కెట్ చైర్మన్ లవుడ్యా మంజుల భాస్కర్, బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, సీనియర్ నాయకులు ఎర్రబెల్లి రాఘవ రావు, శ్రీనివాస్, యకాంతరావు, భాస్కర్, మాదర్, అనుములా మల్లారెడ్డి, మైసయ్యా, మండల నాయ కులు, గ్రామ నాయకులు, తదితరులు, ఉన్నారు..

# నల్లబెల్లి మండల జూనియర్ అసిస్టెంట్ కల్పనని పరామర్శించిన రాణా ప్రతాప్ రెడ్డి





**నర్సంపేట, సెప్టెంబర్ 09,(పీసీడబ్ల్యూ న్యూస్):** నర్సంపేట నియోజకవర్గం,నల్లబెల్లి మండలం తహశీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తు ఆత్మహత్యా యత్నానికి పాల్పడి నర్సంపేట పావని నర్సింగ్ హోమ్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నా వాంకుడోతు కల్పన ని పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని డాక్టర్ ని అడిగి తెలుసుకొని,వారికి మెరుగైన వైద్యం అందించాలని కోరిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా గోగుల రాణా ప్రతాప్ రెడ్డి అనంతరం రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ కల్పన ఆత్మహత్యా యత్నానికి పాల్పడడానికి కారణం అయిన కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన నాయకులను చట్టపరంగా శిక్షించాలి, ఇలాంటి సంఘటన మరి ఏ ఉద్యోగికి కూడా జరగకుండా వెంటనే చర్యలు తీసుకొని వారికి శిక్ష పడేలా చూడాలని అన్నారు. కల్పన కి న్యాయం జరగకపోతే భారతీయ జనతా పార్టీ తరుపున పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రాంచందర్ రెడ్డి,నల్లబెల్లి మండల అధ్యక్షులు తడుక వినయ్,మండల ప్రధానకార్యదర్శులు ఈర్ల నాగరాజు,గుగులోతు తిరుపతి,ఉపాధ్యక్షులు సింగిరెడ్డి యాదగిరి, మండల నాయకులు వల్లే పర్వాతలు,ములుక రాజేష్,ఓరుగంటి రాజు,నాగపూరి సాగర్, తిమ్మారం శివ,కంచె రవి,రాపర్తి అనిల్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టీ హెూదా పరిరక్షణకై లంబాడీల భారీ ధర్నా !

**లంబాడీల ఎస్టీ హెూదాను కాపాడవలసిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదే.**

**రాష్ట్ర వ్యాప్తంగా లంబాడీల ఆత్మగౌరవ ర్యాలీలకు పిలుపు ఇచ్చిన ఎల్ - జేఏసీ**



**హన్మకొండ సెప్టెంబర్ 09(పిసిడబ్ల్యు న్యూస్):** లంబాడీ జాయింట్ యాక్షన్ కమిటీ (ఎల్ జే ఏ సి) పిలుపు మేరకు మంగళ వారం హనుమకొండ లోని ఏకశిలా పార్కు సమీపం లోని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, అమరుడు టాను నాయక్ విగ్రహం వద్ద లంబాడీల ఎస్టీ రిజర్వేషన్ల ను కాపాడాలంటు లంబా డీలపై నిరాధార ఆరోపణ లు చేస్తున్న కోయ గోండుకు చెందిన రాజకీయ నాయకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ జేఏసీ ఆధ్వర్యంలో లంబాడీల భారీ నిరసన ధర్నా కార్యక్రమం జరిగింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న లంబాడి గిరిజన విద్యార్థులు యువకులు, ఉద్యోగులు మహిళలు ఇతర కార్యకర్తలు పెద్ద ఎత్తున హనుమకొండకు చేరుకొని ఈ ర్యాలీలో పాల్గొన్నారు. స్వార్థపర కోయ గోండుకు చెందిన కొద్దిమంది రాజకీయ నాయకుల వైఖరిని తీవ్రంగా నిరసిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అదేవిధంగా నాడు తెలంగాణలోని లంబాడీల ను రాజ్యాంగ బద్ధంగా ఎస్టి లో చేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు కూడా రాష్ట్రం.లో అధికారంలో ఉందని లంబాడీల ఎస్టీ రిజర్వేషన్ లను కాపాడవలసిన బాధ్యత కూడా రాష్ట్ర ప్రభుత్వానిదే ననీ ధర్నాలో పాల్గొన్న నాయకులు స్పష్టం చేశారు. లంబాడీలను నిర్లక్ష్యం చేసిన, సుప్రీం కోర్టులో లంబాడీల పక్షాన రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు పోరాడక పోయిన రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలోనూ రాబోయే అసెంబ్లీ ఎన్నికలలోను లంబాడీల వ్యతిరేకమైన పార్టీలను బొంద పెడతామని వక్తలు హెచ్చరించారు. వెంటనే కాంగ్రెస్ పార్టీతో పాటు బిజెపి కమ్యూనిస్టు పార్టీలు తమ వైఖరిని స్పష్టం చేయాలని అందుకు ఆయా పార్టీలో ఉన్న లంబాడి రాజకీయ నాయకులు బాధ్యత తీసుకోవాలని లేని యెడల ఆయా పార్టీల నుండి లంబాడీలు బయటికి వచ్చి ఉద్యమంలో పాల్గొనాలని వక్తులు పిలుపు నిచ్చారు. లంబాడీల ఎస్టీ హెూదా పరిరక్షణకై 32 జిల్లాలలో లంబాడీల ఆత్మగౌరవ ర్యాలీ లు, సభలను నిర్వహించి నిరసనను తెలుపాలని అందు కు వారం రోజుల్లో కార్యాచరణ ను రూపొందిస్తామని స్పష్టం చేశారు. లంబాడీల శాంతి ర్యాలీకి జిల్లా యంత్రాంగం పోలీసులు అనుమతి ఇవ్వక పోవడాన్ని తీవ్రంగా నిరసించారు. ఈ ధర్నా ను ఉద్దేశించి లంబాడీ జాయింట్ యాక్షన్ కమిటీ (ఎల్ – జేఏసీ) కన్వీనర్ జైసింగ్ రాథోడ్, కన్వీనర్ జాటోత్ కిషన్ నాయక్, సమన్వయకర్త వి.ఎన్ నాయక్, ఎల్ఆర్పి జాక్ నేత రాజు నాయక్, అముగోత్ వినోద్, ఎల్ జాక్, లంబాడి జాయింట్ యాక్షన్ కమిటీ నేతలు వాంకుడోత్ వీరన్న నాయక్, పోరిక గోవింద నాయక్, వీరమ్మ గోపి సింగ్ నాయక్, కార్పొరేటర్ లావుడి యా రవి నాయక్, బానోత్ వసంత్ నాయక్, బానోత్ వెంకన్న నాయక్, డాక్టర్ ఉదయ్ సింగ్ నాయక్, బానోత్ మంగీలా నాయక్, సమ్మయ్య రాథోడ్, లకావత్ కరుణాకర్ నాయక్, పాడియా గాంగు నాయక్, బానోత్ బిక్షపతి నాయక్, లావుడియా రాజు నాయక్, మూడు రమేష్ నాయక్, అజ్మీర వెంకట్ నాయక్, నునావత్ జవహర్ లాల్, భీమా నాయక్, బానోత్ భాస్కర్ నాయక్, భూక్య శ్రావణ్ నాయక్, ధరావత్ రామచంద్రనాయక్, రామెల్ నాయక్, నరేందర్ పవార్, ధరంసోత్ అనసూయ, బానోత్ నెహ్రూచంద్ నాయక్ ,సంతోష్ నాయక్, సిద్దు నాయక్, తిరుపతి నాయక్, సునీల్, గులాబ్ సింగ్, నరేందర్, రవినాథ్ , గోవర్ధన్ నాయక్, రవీందర్, బాలు నాయక్ తేజా నాయక్ , మరియు 5 వేల మంది లంబాడీలు పాల్గొన్నారు.

# పండ్లు, కూరగాయల సాగులో జిల్లా రైతులను ప్రోత్సహించాలి

**వివిధ శాఖల అధికారులు, మహిళా సమాఖ్య అధ్యక్షులతో జిల్లాలో పండ్లు, కూరగాయల సాగు, తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షా సమావేశం**



**హన్మకొండ సెప్టెంబర్ 09(పిసిడబ్ల్యు న్యూస్):** హనుమకొండ జిల్లాలో పండ్లు, కూరగాయల సాగులో జిల్లా రైతులను ప్రోత్సహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం హన్మకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో వివిధ శాఖల అధికారులు, మహిళా సమాఖ్య అధ్యక్షురాలల తో జిల్లాలో పండ్లు, కూరగాయల సాగు, వాటి అమ్మకాలు, ఇతర ప్రాంతాల నుండి ఎంతెంత వస్తుంది, పట్టు పరిశ్రమ, తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కువ విస్తీర్ణంలో వరి సాగు అవుతుందని, చాలా మంది రైతులు వరి సాగుకే మొగ్గు చూపిస్తున్నారని అన్నారు. ఫ్రూట్స్, వెజిట బుల్స్ కు ఎప్పుడు కూడా మంచి మార్కెట్ ఉంటుందని, ఇతర ప్రాంతాల నుండి దిగుమతి చేసుకోకుండా జిల్లాలోనే ఫ్రూట్స్, వెజిటబుల్స్ సాగు అయ్యే విధంగా అధికారులు రైతులను ప్రోత్సహించాలని పేర్కొన్నారు. ఫ్రూట్స్, వెజిటబుల్స్ ను మహిళా సమాఖ్యల ద్వారా ఒక బ్రాండింగ్ చేస్తూ లాభాలా బాటలో పయనించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో కొంత భూమిని లీజుకు తీసుకుని పట్టు సాగు చేయాలని సూచించారు. మహిళా సమాఖ్య ద్వారా కందులు కొనుగోలు చేసిన అనంతరం ప్రాసెస్ చేసిన తరువాత పప్పు అమ్మకాలు సాగించాలన్నారు. మహిళా సమాఖ్య, మహిళా ఎఫ్ పీ వోలకు మార్గ నిర్దేశం చేస్తూ లాభాలు పొందే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు. డిఆర్డిఏ ఆధ్వర్యంలో మహిళా సమాఖ్యల ద్వారా దాల్ మిల్ నిర్వహణకు చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి మండలంలో ఫ్రూట్స్, వెజిటబుల్స్ సాగయ్యే విధంగా రైతులను ప్రోత్సహించాలని వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులకు సూచించారు. ధాన్యం కొనుగోలు పైనే కాకుండా ఫ్రూట్స్, వెజిటేబుల్స్ మార్కెటింగ్ చేయడం పై ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్, మహిళా సమాఖ్య లు లాభాల బాటలో పయనించాల న్నారు. ఈ సమావేశంలో డిఆర్డివో మేన శ్రీను, జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి, ఉద్యాన శాఖ అధికారి అనసూయ, మార్కెటింగ్ శాఖ అధికారి అనురాధ, జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నవీన్ కుమార్, ఇతర అధికారులతో పాటు ఐనవోలు ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ ప్రతినిధులు, జిల్లా మహిళా సమాఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు.

# మేడారం జాతరపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి

**ప్రతి శాఖ అధికారులు నిర్ణీత సమయంలో పనులు పూర్తి చేయాలి**

**150 కోట్ల రూపాయలతో భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లు**

**భక్తులకు అమ్మవార్లపై భక్తి విశ్వాసం పెంపొందించాలి**

**దేవుళ్ళ వద్ద రాజకీయం చేసిన నాయకులు ఎవరు ఎదగలేదు: మంత్రి సీతక్క**





**ములుగు జిల్లా, సెప్టెంబర్ 09(పిసిడబ్ల్యు న్యూస్):** ములుగు జిల్లా కేంద్రంలో గల ఎస్ ఎస్ తాడ్వాయి మండల కేంద్రంలో గల మేడారం లో వచ్చే సంవత్సరం జనవరి 28 నుండి 31వ తేదీ వరకు జరగనున్న మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ మహా జాతరను పురస్కరించుకొని భక్తులకు సకల సౌకర్యాలు ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని మేడారంలో జరుగనున్న పనులను పరిశీలించడానికి వారంలోగా ముఖ్యమంత్రి మేడారాన్ని పర్యటిస్తారని రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళాశిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ మంత్రి సీతక్క అన్నారు మంగళవారం జిల్లాలోని ఎస్ఎస్ తాడ్వాయి మండలం మేడారం గ్రామంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ఎస్పీ డాక్టర్ శబరిష్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచంద్ర లతో కలసి ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న విఐపి పార్కింగ్ రోడ్డు పోలీస్ కంట్రోల్ రూమ్ హరిత హోటల్ తదితర ప్రాంతాలను పరిశీలించారు అనంతరం మేడారంలోని ఐటీడీఏ సమావేశపు హాల్లో అమ్మవార్ల పూజారులు అన్ని శాఖల అధికారులతో శ్రీ మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతర 2026 పై సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ భక్తుల సౌకర్యాల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 150 కోట్ల రూపాయలను కేటాయించిందని కేటాయించిన నిధులతో ఆయా శాఖల అధికారులు 100 రోజుల నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు గద్దెల ప్రాంతంలో పూజారుల మనోభావాలు దెబ్బ తినకుండా వారి సూచనలు మేరకు నూతన హంగులతో శ్వాశతంగా నిలిచిపోయేలా పనులు చేయాలని మేడారం గ్రామస్తులు పూజార్ల అభిప్రాయాలను సైతం పరిగణలోకి తీసుకోవాలని సూచించారు రాష్ట్ర పండుగనే కాకుండా మరో కుంభమేళా తరహాలో జరగనున్న జాతరకు సామాన్య పౌరుని నుండి రాష్ట్రపతి ప్రధానమంత్రి లాంటి ముఖ్యులు హాజరయ్యే అవకాశం ఉన్నందున వివిఐపి లకు ఇబ్బందులు రాకుండా విమానాలు సైతం దిగే విధంగా ఏర్పాట్లు చేయాలని అన్నారు ఈసారి చేపట్టనున్న పనులు శాశ్వతంగా ఉండే విధంగా పనులపై దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు దేవుళ్ళు కలిగిన ప్రాంతంలో రాజకీయాలు చేసే ఏ రాజకీయ నాయకుడు ఎదగలేదని రానున్న మహా జాతరను విజయవంతం చేయడానికి అన్ని శాఖల అధికారులు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకుని సమన్వయంతో ముందుకు సాగాలని అన్నారు భక్తులకు అమ్మవార్లపై భక్తి విశ్వాసం పెంపొందించేలా జాతర ఏర్పాట్లు చేయాలని ఆమె సూచించారు ఈ సమావేశంలో ప్లీచ్ ఇండియా ఫౌండేషన్ స్థపతి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ ఈ శివ నాగిరెడ్డి అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి పూజారుల సంఘం అధ్యక్షుడు జగ్గరావు ఈ ఓ వీరస్వామి ఆర్కేటెక్చర్ ఇంజనీరింగ్ శాఖల అధికారులు పాల్గొన్నారు

# ఘనంగా కాళోజీ జయంతి

**కాళోజీ విగ్రహానికి పూలమాల వేసిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**





**హన్మకొండ సెప్టెంబర్ 09(పిసిడబ్ల్యు న్యూస్):** ప్రముఖ కవి, పద్మ విభూషణ్ పురస్కార గ్రహీత కాళోజీ నారాయణ రావు జయంతి కార్యక్రమా న్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. హనుమ కొండ కాళోజీ జంక్షన్ లోని కాళోజీ నారాయణరావు విగ్రహానికి జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, హనుమ కొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్ పూల మాలలు వేసి నివాళి అర్పించారు. కాళోజీ జయంతి ఉత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు అక్కడికి వచ్చిన విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. అదే విధంగా హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో కాళోజీ జయంతి ఉత్సవాన్ని అధికారులు సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ చిత్రపటానికి జిల్లా రెవెన్యూ అధికారి వైవి. గణేష్, జిల్లా ఖజానా శాఖ అధికారి శ్రీనివాస్ కుమార్, ఇతర అధికారులు పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశం లో డిఆర్ఓ వైవి గణేష్ మాట్లాడుతూ కాళోజీ నారాయణరావు జీవితం రచనలు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయన్నారు. తెలంగాణ భాషా సాహిత్యానికి విశేష కృషి చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డీఈవో వాసంతి, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నవీన్ కుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలరాజు, ఇతర అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# ములుగు జిల్లా కాంగ్రెస్ ముఖ్యనేతల సమావేశంలో సీతక్క





**ములుగు జిల్లా, సెప్టెంబర్ 09(పిసిడబ్ల్యు న్యూస్):** మేడారం జాతర ఖ్యాతి ప్రపంచం నలుమూలల తెలిసేలా మేడారం జాతర ఏర్పాట్లు చేస్తామని తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మాత్యులు దనసరి అనసూయ సీతక్క స్పష్టం చేశారు. ఈరోజు గోవిందరావుపేట మండల కేంద్రంలోని పి.ఎస్.ఆర్. గార్డెన్స్ లో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి కాంగ్రెస్ ముఖ్యనేతల సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ, ఈ నెల 13న మేడారం జాతర ఏర్పాట్లను పరిశీలించడానికి వస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆసియా ఖండంలోనే అతి పెద్ద గిరిజన జాతర అయిన మేడారం జాతరలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు జరుగుతాయని ఆమె అన్నారు. బి.ఆర్.ఎస్. పార్టీ మేడారం దేవతల పేరిట రాజకీయాలు చేస్తోందని, అలాంటి వారికి ఆ తల్లుల శాపాలు తప్పవని సీతక్క మండిపడ్డారు. “శవ రాజకీయాలు చేయడం కాదు, దమ్ముంటే ప్రజాసేవ చేయాలి” అంటూ సవాల్ విసిరారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ పథకాల వివరాలను సీతక్క వివరించారు. ఒకే ఏడాదిలోనే 53,000 ఉద్యోగాలు భర్తీ చేయడం, మరో 22,000 ఉద్యోగాలు ఇవ్వడానికి సిద్ధం కావడం, అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, గిరిజన ప్రాంతాలకు అదనంగా 1,500 ఇండ్లు కేటాయించడం, రైతులకు రైతు భరోసా పథకం కింద సంవత్సరానికి ?12,000, రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద సంవత్సరానికి ?12,000, రేషన్ కార్డులు లేని వారందరికీ రేషన్ కార్డులు, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, ?500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఉచిత డ్వాక్రా రుణాలు, రైతులకు 2018 నుండి డిసెంబర్ 9, 2023 వరకు పంట రుణాలు తీసుకున్న వారికి ?2 లక్షల రుణమాఫీ వంటి పథకాలు అమలు చేస్తున్నామని ఆమె గుర్తుచేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం లక్ష్యంగా ప్రతి కార్యకర్త ప్రజల్లోకి వెళ్లాలని, ప్రతి పథకాన్ని గడపగడపకు చేరేలా కృషి చేయాలని సూచించారు. “ప్రతి కార్యకర్తకు అండగా నేనున్నాను, కాంగ్రెస్ అభ్యున్నతికి కష్టపడిన వారికి సముచిత పదవులు ఖాయం” అని ఆమె భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మల్లాది రాంరెడ్డి, ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, జిల్లా, మండల, గ్రామ స్థాయి కాంగ్రెస్ నేతలు, ప్రజాప్రతినిధులు, యూత్, మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# కాళోజీ ఆశయాలను నిజ జీవితంలో అలవరచుకోవాలి

**● వైస్ ఛాన్సలర్ డాక్టర్ పివి నందకుమార్ రెడ్డి**



**వరంగల్, సెప్టెంబర్ 09(పిసిడబ్ల్యు న్యూస్) :** ప్రజాకవి కాళోజీ నారాయణ రావు జయంతి సందర్భంగా కాళోజీ నారాయణ రావు ఆరోగ్య విశ్వవిద్యాలయం లోని కాళోజీ విగ్రహానికి వైస్ ఛాన్సలర్ డాక్టర్ . పి . వి . నందకుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ డాక్టర్. కె. నాగార్జున రెడ్డి, సి వో ఈ డాక్టర్ . వై . మల్లేశ్వర అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ బి . శ్రీనివాస్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రజాకవి కాళోజి నారాయణరావు జయంతిని పురస్కరించుకొని వైస్ ఛాన్సలర్ డా. నందకుమార్ రెడ్డి తెలంగాణ సాధనలో కాళోజీ సేవలను కొనియాడారు. వారు చెప్పిన విలువలు , ఆశయాలని మన నిజ జీవితంలో అలవరచుకోవాలని సూచించారు.

# 33వ డివిజన్ అభివృద్ధిపై షబానా మహమ్మద్ దృష్టి...

**- 'మార్పు తీసుకొస్తా' - కరీంనగర్ 33వ డివిజన్ నుంచి షబానా మహమ్మద్ హామీ...**

**కరీంనగర్,సెప్టెంబర్09(పీసీడబ్ల్యూన్యూస్):** కరీంనగర్, హుస్సేనీపురా: రానున్న మున్సిపల్ ఎన్నికలలో కరీంనగర్ నగరంలోని 33వ డివిజన్ న్యూ నుంచి మరోసారి పోటీ చేయనున్నట్లు షబానా మహమ్మద్ ప్రకటించారు. గతంలో 2020లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసిన ఆమె, ఈసారి కూడా ప్రజల ఆశీస్సులు కోరుతున్నారు. ఈ సందర్భంగా షబానా మహమ్మద్ మాట్లాడుతూ, “గత ఎన్నికల సమయంలో ఈ డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తానని ప్రజలకు మాటిచ్చాను. దురదృష్టవశాత్తు, ఆ అవకాశం లభించలేదు. ఇప్పుడు మరోసారి ప్రజల ముందుకు వస్తున్నాను. ఈ డివిజన్‌లో సరైన అభివృద్ధి జరగలేదని స్వయంగా మా పార్టీ నగర అధ్యక్షులు నరేందర్ రెడ్డి కూడా గుర్తించారు” అని అన్నారు. 33వ డివిజన్‌లో మార్పు తీసుకొచ్చి, అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు. “ప్రజలందరూ కలిసికట్టుగా నాకు మద్దతు ఇచ్చి గెలిపిస్తే, నేను ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాను. ఈ డివిజన్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాను” అని ఆమె హామీ ఇచ్చారు. డివిజన్ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని, ప్రజల సమస్యలను పరిష్కరించడమే తన ప్రాధాన్యత అని షబానా మహమ్మద్ పేర్కొన్నారు. ఈసారి ఎన్నికల్లో విజయం సాధించి, ప్రజలకు సేవ చేయాలని ఆమె ఆకాంక్షించారు.



# గణేష్ నవరాత్రి ఉత్సవాలలో పోలీసుల సేవలు అభినందనీయం

**పోలీస్ కమిషనర్‌ను కలిసి శుభాభినందనలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు**

**కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాల ప్రజలు సంతృప్తి..స్వేచ్ఛ, శాంతియుత వాతావరణంలో పండుగల నిర్వహణ పట్ల ప్రభుత్వ ప్రత్యేక దృష్టి**

**కరీంనగర్ టౌన్ సెప్టెంబర్ 9(పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రవ్యాప్తంగా తొమ్మిది రోజులపాటు అంగరంగ వైభవంగా కొనసాగిన గణేష్ నవరాత్రి ఉత్సవాలలో పటిష్టమైన భద్రత ఏర్పాట్లను చేయడంతో పాటు ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ పర్యవేక్షణలో పోలీసులు అందించిన సేవలు అభినందనీయమని జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా నేడు 30వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు




దొంతి గోపి, కాంగ్రెస్ నాయకులు రామిడి రాజిరెడ్డి, నూనె గోపాల్ రెడ్డి, పంబాల రాజ్ కుమార్, బండిపెల్లి ప్రవీణ్, కొలగాని అనిల్ తదితరులు కరీంనగర్ పోలీస్ కమిషనర్ షేక్ గౌస్ ఆలం గారిని కమిషనరేట్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పూల కుండీ అందజేసి శుభాభినందనలు తెలియజేయడం జరిగింది.వినాయక చవితికి ముందు గణేష్




మండప నిర్వాహకులతో కమిషనరేట్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి నిర్వాహకులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు భక్తులకు కల్పించవలసిన సౌకర్యాలు శాంతిభద్రతల ఏర్పాట్లపై సూచనలు అభిప్రాయాలు స్వీకరించడంతోపాటు అటు నిర్వాహకులకు, ఇటు భక్తులకు, ప్రజలకు భద్రత విషయంలో సంపూర్ణ విశ్వాసం కలిగే విధంగా ఉత్సవాలలో పోలీసు శాఖ పక్షాన తీసుకుంటున్న జాగ్రత్తలను, చర్యలను వివరించడంతోపాటు ఆ దిశగా కార్యాచరణను అమలు చేసిన పోలీస్ కమిషనర్ మరియు పోలీస్ సిబ్బంది సేవలు అభినందనీయమని పోలీసు వారి పూర్తి సహకారంతో గణేష్ నవరాత్రి ఉత్సవాలతో పాటు ముస్లిం సోదరుల మిలాద్ ఉన్ నబి వేడుకలు కూడా పూర్తి శాంతియుత వాతావరణంలో జరగడం దీని పట్ల ప్రజలు సంతృప్తిని వ్యక్తం చేయడం హర్షించదగ్గ పరిణామం అని అన్నారు.

# లయన్ మాన్వాడ శంకర్ వనజ దంపతులకి లయన్స్ క్లబ్ ద్వారా చేసినటువంటి సేవా కార్యక్రమాలకు గుర్తించి రాష్ట్రస్థాయి కీర్తిరత్న సేవా పురస్కారాన్ని పొందినందున దాన్ని గుర్తించి "మోప", ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం..

**కరీంనగర్ టౌన్ సెప్టెంబర్ 9(పిసిడబ్ల్యూ న్యూస్):** లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ గోల్డెన్ శాతవాహన ఎల్ సి ఎఫ్ కోఆర్డినేటర్ లయన్ మాన్వాడ శంకర్ వనజ దంపతులకి లయన్స్ క్లబ్ ద్వారా చేసినటువంటి సేవా కార్యక్రమాలకు గుర్తించి రాష్ట్రస్థాయి కీర్తిరత్న సేవా పురస్కారాన్ని పొందినందున దాన్ని గుర్తించి "మోప", ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి సన్మాన కార్యక్రమం మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ చేతుల మీదుగా సన్మానము శాలువా మెమొంటోతో సత్కరించడం జరిగింది, ఈ కార్యక్రమంలో మోప స్టీరింగ్ కమిటీ సభ్యులు




పాల్గొన్నారు, ఈ కార్యక్రమం ఎస్ ఆర్ ఆర్ బంకెట్ హాల్ సప్తగిరి




కాలనీ కరీంనగర్ లో జరిగింది, ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ గోల్డెన్ శాతవాహన అధ్యక్షులు ఎన్ గిరిధర్ రావు కార్యదర్శి నరసింహారెడ్డి కోశాధికారి డాక్టర్ కె రమేష్ ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్ సిహెచ్ రాములు చార్టర్ ప్రెసిడెంట్ అక్కని పల్లి అజయ్ కుమార్లయన్స్ క్లబ్ సభ్యులు అభినందనలు తెలియజేశారు, శంకర్ మోపా స్టీరింగ్ కమిటీ మెంబర్స్ అందరికీ ధన్యవాదములు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది, అనుపురం పాఠశాల ప్రధానోపాధ్యాయులు జీ. విట్టల్,ఎస్ దేవేందర్, బి రమేష్, ఏం లక్ష్మీనారాయణ అభినందనలు తెలియజేశారు.

# జయన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాలు...

**హుజూరాబాద్,సెప్టెంబర్09(పీసీబ్ల్యూ న్యూస్):** గుడిపాటి సరిత జయపాల్ రెడ్డి వ్యవస్థాపక అధ్యక్షురాలి గా ఉన్న జయన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో హుజూరాబాద్ మండలంలోని వివిధ గ్రామాల్లో ఉచిత కంటి వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. ఈ శిబిరాలను శంకర కంటి ఆసుపత్రి, హైదరాబాద్ మరియు జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి.ఈ వైద్య శిబిరంలో భాగంగా కంటి శుక్లాలు, చిన్నపాటి గడ్డలు, కురుపులు వంటి సమస్యలతో బాధపడుతున్న వారికి ప్రత్యేకంగా చికిత్స అందిస్తారు. అవసరమైన వారికి హైదరాబాదులోని శంకర కంటి ఆసుపత్రికి ప్రత్యేక బస్సులలో తరలించి ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహించనున్నారు. **అంధత్వంపై పోరాటం:** ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు సరిత జయపాల్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామ గ్రామాన కంటి శిబిరాలు నిర్వహించి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడమే తమ లక్ష్యమని తెలిపారు. మొదటి విడతలో భాగంగా 3,000 మందికి కంటి పరీక్షలు నిర్వహించి, 500 మందికిపైగా ఆపరేషన్లు చేయించామని, మిగతా వారికి కంటి చుక్కల మందులు పంపిణీ చేశామని ఆమె వివరించారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.**శిబిరాల వివరాలు:** ఈ శిబిరాలు సెప్టెంబర్ 9 నుండి 13 వరకు వివిధ సమయాల్లో కొనసాగుతాయి.తేదీలు , వేదికలు:సెప్టెంబర్ 9 (మంగళవారం): ఉదయం 9:00 నుండి మధ్యాహ్నం 2:00 వరకుసెప్టెంబర్ 10 (బుధవారం): ఉదయం 9:00 నుండి సాయంత్రం 3:00 వరకుసెప్టెంబర్ 11 (గురువారం): ఉదయం 9:00 నుండి సాయంత్రం 2:00 వరకు




, ఉదయం 9:00 నుండి సాయంత్రం 5:00 వరకుసెప్టెంబర్ 12 (శుక్రవారం): ఉదయం 9:00 నుండి సాయంత్రం 2:00 వరకు , ఉదయం 9:00 నుండి సాయంత్రం 5:00 వరకుసెప్టెంబర్ 13 (శనివారం): ఉదయం 9:00 నుండి సాయంత్రం 2:00 వరకు ,ఉదయం 9:00 నుండి సాయంత్రం 5:00 వరకుశిబిరానికి వచ్చేవారు తీసుకెళ్లాల్సినవి:ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ.ప్రస్తుతం వాడుతున్న మందుల వివరాలు.కుటుంబ సభ్యుల ఫోన్ నంబర్లు.మరిన్ని వివరాల కోసం, ఆసక్తి గల వారు 9010776119 నంబర్‌కు సంప్రదించవచ్చు.

# ఘనంగా మండల స్థాయి కళా ఉత్సవ పోటీలు





**హన్మకొండ సెప్టెంబర్ 09(పిసిడబ్ల్యు న్యూస్):** హసన్ పర్తి మండల పరిధి లోని పి.ఎం. జెడ్పి హెచ్ ఎస్ బాలికల ఉన్నత పాఠశాల లో, హసన్ పర్తి మండల విద్యాశాఖ ఆధ్వర్యం లో మండల స్థాయి కళా ఉత్సవ్ పోటీలు ఘనంగా నిర్వహించబడ్డాయి.మొత్తం 12 అంశాలలో జరిగిన ఈ పోటీలలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల లకు చెందిన సుమారు 100 మంది విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించా రు. విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకుని, కళా రంగంపై వారి ఆసక్తిని స్పష్టంగా చూపించాయి. ఈ సందర్భంగా మండల విద్యాధికారి ఏ.శ్రీనివాస్ మాట్లాడుతూ "విద్యార్థులు కళల పట్ల ఆసక్తిని పెంపొందించు కోవాలి. కళలు విద్యార్థుల ఒత్తిడిని దూరం చేస్తాయి. ఉపాధ్యాయులు విద్యార్థుల ఆసక్తిని గుర్తించి, వారు ఎంచుకున్న రంగంలో ప్రోత్సహించాలి" అని సూచించారు.**విజేతల జాబితా:** మ్యూజిక్ సోలో: కె.రమ్యశ్రీ – టీజీఆర్ఎస్ హసన్ పర్తి, ఇన్‌స్ట్రుమెంటల్ మ్యూజిక్ (మెలోడీ): బి.జాన్ వెస్లీ – పి.ఎం.శ్రీ జెడ్పిహెచ్ఎస్ బాలికల ఉన్నత పాఠశాల, శాస్త్రీయ నృత్యం: ఏ.హర్షిత – టీజీఆర్ఎస్ హసన్ పర్తి ,జానపద నృత్యం: కె.సహస్ర టీం – టీజీఆర్ఎస్ హసన్ పర్తి , థియేటర్ ఆర్ట్స్: జె. సాయి ప్రియ టీం – కేజీబీవీ హసన్ పర్తి, విజువల్ ఆర్ట్స్ (2డి): ఎం.మహశ్రీ – కేజీబీవీ హసన్ పర్తి, విజువల్ ఆర్ట్స్ (3డి): కె. రాహుల్ చంద్ – జెడ్పిహెచ్ఎస్ భీమారం, సాంప్రదాయక కథ వచనం: హెచ్.బిందు – కేజీబీవీ హసన్ పర్తి వీరందరూ ఈ నెల 12వ తేదీన జరగనున్న జిల్లా స్థాయి కళా ఉత్సవ్ పోటీలకు హాజరు కానున్నారు. సంబంధిత పాఠశాలల ప్రిన్సిపాల్‌లు విద్యార్థులను సిద్ధం చేయాలని మండల విద్యాధికారి సూచించారు. స్థానిక ఉపాధ్యాయులు భారతి, శ్రీదేవి, శ్రీధర స్వామి, నితిన్, శ్రీధర్, లీలావతి, చైతన్య, సిఆర్పిలు రాజకుమార్, రజని కుమారి తదితరులు పాల్గొన్నారు.





## శ్రీవారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు బ్రహ్మాండంగా చేయండి: కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి సెప్టెంబర్09(పీసీబ్ల్యూ న్యూస్):** శ్రీవారి బ్రహ్మోత్సవాలకు నగరంలో ఏర్పాట్లు బ్రహ్మాండంగా చేయాలని, పారిశుద్ధ్య పనులు మెరుగ్గా చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. శ్రీవారి బ్రహ్మోత్సవాల నేపథ నగరంలో పారిశుద్ధ్యం, తదితర అంశాలపై మంగళవారం నగరపాలక సంస్థ, టిటిడి అధికారులతో కమిషనర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. నగరంలోని అన్ని ప్రాంతాల్లో టిటిడి, నగరపాలక సంస్థ అధికారులు సమన్వయం చేసుకుని పారిశుద్ధ్య పనులు మెరుగ్గా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. భక్తుల సంచారం ఎక్కువగా ప్రాంతాల్లో మొబైల్ టాయిలెట్స్ ఎక్కువగా ఏర్పాటు చేయాలని తెలిపారు..అలాగే ప్రధాన కూడళ్లలో విద్యుత్ దీపాలంకరణలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఫుట్ పాత్ లకు రంగులు వేయాలని, డివైడర్ల మధ్యలో మొక్కలు నాటి అందంగా తీర్చి దిద్దాలని అన్నారు. అదనంగా సిబ్బందిని ఏర్పాటు వేసుకుని నగరంలో బ్రహ్మోత్సవ ఏర్పాట్లు బ్రహ్మాండంగా ఉండేలా అధికారులు సమన్వయం చేసుకుని చేయాలని అన్నారు. డిప్యూటీ కమిషనర్ అమరయ్య, టిటిడి సూపరింటెండెంట్ ఇంజినీర్ చంద్రశేఖర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, హార్టికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ, డి. ఈ. లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులను పరిశీలించిన కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి సెప్టెంబర్09(పీసీబ్ల్యూ న్యూస్):**నగరంలోని గాంధీభవన్ పరిసరాలతో పాటు, అలిపిరి ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య మంగళవారం ఉదయం పరిశీలించారు. గాంధీభవన్ లో బోరు మరమ్మతులు చేయించాలని, పారిశుద్ధ్యం మెరుగ్గా చేయించాలని భవన్ సభ్యులు కోరారు. కాలువల్లో చెత్త లేకుండా తొలగించాలని, బోరు మరమ్మతులు చేసి, మురుగునీరు వెళ్ళే పైపులైన్ బాగు చేయాలని అధికారులను ఆదేశించారు. అలిపిరి పరిసర ప్రాంతాల్లో ఉన్న దుకాణాల వారు చెత్త చెదారం రోడ్ల పక్కన వేయకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని తెలిపారు. కమిషనర్ వెంట డిప్యూటీ మేయర్ ఆర్ సి మునికృష్ణ, కార్పొరేటర్లు పొన్నాల చంద్ర, రేవతి, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, ఏసిపి మధు, డి.ఈలు మధు, శిల్ప, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య తదితరులు ఉన్నారు.

## గర్భిణీ మహిళలకు ఆహారం పంపిణి



**గన్నవరం సెప్టెంబర్09(పీసీబ్ల్యూ న్యూస్):**అంబేద్కర్ కోన సీమ జిల్లా పి గన్నవరం ప్రభుత్వఆసుపత్రి నందు వేణి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళ వారం సుమారు 300 గర్భిణీ మహిళలకు ప్రధాని మంత్రి మాతృత్వ యోజన కార్యక్రమం లో బాగముగా ఆహారం పంపిణి పి గన్నవరం పోలీస్ అధికారి బి శివ కృష్ణ డా కోటేశ్వరరావు డా చందన డా శిరీష డా వందనహెడ్ నర్స్ రాజేశ్వరి గ్రామ పెద్దలు నల్లా పెద్ద కాపు గిడ్డి ఆనంద గోదావరి రాష్ట్ర సమితి పార్టీ అధినేత అంబేద్కర్ రిపబ్లిక్ పార్టీ పి గన్నవరం అసెంబ్లీ సెక్రటరీ జర్నలిస్ట్ డా నెలపూడి రామకృష్ణ వాకర్ క్లబ్ ప్రెసిడెంట్ టి సుబ్బారావు బళ్ళ నాగేస్వరావు చేతులు మీద ఆహారం పంపిణి చేశారు వేణి ఫౌండేషన్ చైర్మన్ సమాజసేవను సభ లో వక్తలు కొని యాడినారు వేణి ఫౌండేషన్ ప్రతి నిధులు టి పార్థ సారధిఆకాశం రాజా రావుకొమ్ముల వెంకట్ జె దొర బాబు జె యస్ దొర బాబు పి హెచ్ సి డైరెక్టర్ కోట రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్కొనారు